
సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

బుధవారం • 21 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 233 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

గీతం దొడ్డి దారి కోసం
అడ్డగోలు అనుమతి
ఈ పాపం ప్రవీణ్‌కుమార్‌దే !





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరంలో వివాదాస్పదమైన గీతం విద్యాసంస్థలకు మేలు చేకూర్చేందుకు అప్పటి జీవీఎంసీ కమిషనర్‌గా వ్యవహరించిన ప్రస్తుత జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చట విరుద్ధంగా అడ్డగోలు అనుమతులు ఇచ్చిన విషయం బయట పడింది. గీతం ఇంజనీరింగ్ కాలేజి, మెడికల్ కాలేజిలను అనుసంధానం చేస్తూ జీవీఎంసీ రోడ్డు కింద నుంచి 'సబ్ వే' (సొరంగ మార్గం) నిర్మించేందుకు ప్రవీణ్‌కుమార్ అనుమతులిచ్చి వివాదంలో చిక్కుకున్నారు. జాయింట్ కలెక్టర్‌గా, జీవీఎంసీ కమిషనర్‌గా, జిల్లా కలెక్టర్‌గా విశాఖలోనే పదవులు వెలగబెట్టడానికి ప్రవీణ్‌కుమార్ ఇక్కడ రాజకీయ నాయకుల అడుగులకు మడుగులెత్తి పని చేస్తున్నారనడానికి ఇదే పెద్ద ఉదాహరణ. నిబంధనల ప్రకారం జీవీఎంసీ రుషికొండ-ఎండాడ ప్రధాన రోడ్డు (ప్రభుత్వ ఆస్తి) మధ్యలో నుంచి సబ్‌వేను నిర్మించడానికి నిబంధనలు అంగీకరించవు. ప్రభుత్వ రోడ్డు అంతర్భాగాన్ని తవ్వించేసి, దానిగుండా సొరంగ మార్గాన్ని ఏర్పాటు చేయడమన్నది రాష్ట్రంలో ఎప్పుడూ ఇంతవరకూ జరగలేదు. పైగా జీవీఎంసీ రహదారి దిగువన సొరంగ మార్గం ఏర్పాటు చేసి దానిని రహదారిగా వినియోగిస్తున్న 'గీతం' ఒక్క రూపాయి కూడా జీవీఎంసీకి చెల్లించడం లేదు. ఈ సొరంగ మార్గానికి అనుమతినిచ్చినప్పుడు ఈ ఐఏఎస్ అధికారి అటువంటి నిబంధన కూడా విధించలేదు. ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు అవసరాలకు ఈ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ దారధత్తం చేసి పారేశారు. ఇక్కడ ప్రజల ఇబ్బందుల్ని గమనించలేదు. వారి ఇక్కట్లు ప్రవీణ్ కుమార్‌కు పట్టలేదు. గీతం సంస్థల ఛైర్మన్, శాసన మండలి సభ్యుడు

మిగతా 2లో ▶

ప్రవీణ్ నుంచి సమాధానం లేదు


గీతం సంస్థలకు సబ్‌వే నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసిన విషయమై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరణ ఇవ్వలేకపోయారు. అప్పటి జీవీఎంసీ కమిషనర్‌గా వ్యవహరించిన ప్రవీణ్‌కుమార్‌ను ఈ అనుమతి విషయమై ప్రశ్నించడం జరిగింది. అయితే అందరికీ సబ్‌వేలు అనుమతినిస్తున్నాం కదా అంటూ విషయాన్ని పలచబెట్టడానికి ప్రయత్నించారు. అప్పుడు ప్రవీణ్‌కుమార్ ప్రస్తావించిన కార్పొరేషన్స్ చట్టం 399, జీఓఎంఎస్ నెంబరు 116లో కూడా సబ్‌వేలకు అనుమతి ఇవ్వమని ఎక్కడా లేదన్న విషయానికి సంబంధించిన డాక్యుమెంట్లను చూపించడం జరిగింది. దీంతో తనకు రెండు రోజులు సమయం ఇస్తే ఫైళ్ళను రప్పించుకొని వివరణ ఇస్తామన్నారు. ఇది జరిగి నెలరోజులైనా ప్రవీణ్‌కుమార్ దగ్గర నుంచి సమాధానం రాలేదు.

మట్టితో కళ..



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగం విద్యార్థులు మంగళవారం మట్టిబొమ్మల వర్కుషాప్‌లో వివిధ కళాకృతులను తయారుచేస్తున్న దృశ్యం
-ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్

మరో బ్యాంక్ మోసం
మాజీ సీఎండీపై చార్జిషీటు



న్యూఢిల్లీ: ప్రముఖ ప్రభుత్వ రంగబ్యాంకు, ముఖ్యమైన వాణిజ్య బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు మరోసారి వార్తల్లో నిలిచింది. బ్యాంకు మాజీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఇతర డైరెక్టర్లపై సీబీఐ కేసులు నమోదు చేసింది. మోసం, ఫోర్జరీ ఆరోపణలతో ఈ చర్యకు దిగింది. 2013లో రూ68కోట్ల రుణాలను అక్రమంగా మంజూరు చేసినట్టుగా టిఎస్ హజారీలో ప్రత్యేక సిబిఐ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్లో పేర్కొంది. కెనరా బ్యాంకు సీఎండీ ఆర్.కె. దుబే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లపై అవినీతి నిరోధక చట్టంలోని

మిగతా 3లో ▶

భారత్‌కు రానంటే రాను
సీబీఐకి చెప్పేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ



ఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ఏకంగా రూ.13,000 కోట్లకు పైగా టోపీ పెట్టి విదేశాలకు పరారైన వజ్రాల వ్యాపారి నీవర్ మోదీ స్వదేశానికి వచ్చి విచారణను ఎదుర్కోలేనంటూ సీబీఐ పంపిన డిజిటల్ సమన్లకు సమాధానం ఇచ్చారు. సీబీఐ, ఈడీ తన ఆస్తులను, పత్రాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా దర్యాప్తునకు అవసరమైన సమాచారం అందించలేని అచేతనుడిగా తనను మార్చేశాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా కార్యాలయంలోని సర్వర్లను సీబీఐ స్వాధీనం చేసుకున్న విషయం మీకు తెలుసు. దీంతో చట్టప్రకారం నన్ను నేను సమర్థించుకునేందుకు వీలుగా నా ప్రాథమిక హక్కును సరిగ్గా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఏ సమాచారం అందించలేని వికలుడిగా మారిపోయాను" అని తన

మిగతా 3లో ▶


శశికళ భర్త ఎం.నటరాజన్
కన్నుమూత



చెన్నై: కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న శశికళ భర్త ఎం.నటరాజన్ (73) చికిత్స పొందుతూ చెన్నైలోని ఓ ఆస్పత్రిలో కన్నుమూశారు. గత సంవత్సరం అక్టోబర్‌లో మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నఆయనకు మళ్లీ ఇదే సమస్య తలెత్తడంతో రెండు వారల నుంచి గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున 1.35 గంటలకు నటరాజన్ మృతిచెందినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. గతంలో ప్రజా సంబంధాల అధికారిగా పనిచేసిన నటరాజన్.. 1975లో శశికళను వివాహం చేసుకున్నారు. అంతేకాక

మిగతా 3లో ▶

పవన్ విమర్శలు
తీవ్రమైనవి
సీరియస్‌గా తీసుకుంటున్నా
వైకాపా, జనసేన.. భాజపా కోవర్టులు
న్యాయం కోసం పోరాడుతుంటే యుద్ధం అంటారా?
ఎంపీలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్



అమరావతి: తనకు, ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య విభేదాలు ఉన్నాయని, అందువల్లే తనకు మోదీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, పవన్ విమర్శలు తీవ్రమైనవని అభిప్రాయపడుతున్నారు. నిత్యమూ రాజకీయాలు చేసే జగన్, ఇటువంటి విమర్శలు చేస్తే పట్టించుకోబోనని, కానీ తాను మిత్రుడిగా భావించిన పవన్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తనకు, ప్రధానికి మధ్య విభేదాలపై పవన్ ఆధారాలు చూపాలని అన్నారు. లోకేష్ అవినీతిపై మోదీ వద్ద ఆధారాలు ఉన్నాయని పవన్ చెప్పడాన్ని కూడా చంద్రబాబు ఎంపీలతో ప్రస్తావించారు. అసత్య ఆరోపణలు చేసి ఎవరికి

మిగతా 3లో ▶

అవిశ్వాసానికి అడ్డుపుల్లలు



- పట్టుబిగిస్తున్న అన్నాడీఎంకే, టీఆర్ఎస్
- ఆందోళనలతో సభలో గందరగోళం
- లోక్‌సభ రేపటికి వాయిదా
- రాజ్యసభలో అదే పరిస్థితి

దిల్లీ: విభజన చట్టం, ప్రత్యేక హోదా ప్రధాన అజెండాగా కేంద్ర ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఏపీకి చెందిన తెలుగుదేశం, వైసీపీ పార్టీకి చెందిన ఎంపీలు స్పీకర్‌కు అందచేసిన అవిశ్వాస తీర్మానాలు చర్చకు నోచుకోవడం లేదు. సభ సజావుగా సాగితేనే చర్చకు అవకాశం కల్పిస్తామంటూ లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ పేర్కొనడంతో ఏపీ ఎంపీలు కాస్త సమన్వయంతో వ్యవహరిస్తున్నప్పటికీ, ఒకప్పటి ఉమ్మడి రాష్ట్రం, ప్రస్తుత దాయాది రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణకు చెందిన ఎంపీలు తమ తమ డిమాండ్లతో ఉభయ సభలు సజావుగా సాగనీయకుండా అడ్డుతగలడంతో సభలో అవిశ్వాసానికి సంబంధించి మంగళవారం కూడా చర్చకు నోచలేదు. వరుసగా రెండు రోజులు పాటు వాయిదాలతోనే సభలు సాగుతుండడంతో కాలయాపన జరుగుతోంది. లోక్‌సభ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే

మిగతా 2లో ▶

అమెరికాలో
భారతీయుల ర్యాలీ



వాషింగ్టన్: అమెరికా వ్యాప్తంగా వందలాది మంది భారతీయ ఉద్యోగులు, నిపుణులు ర్యాలీలు నిర్వహించారు. అమెరికా పౌరసత్వమైన గ్రీన్‌కార్డుల జారీకి బాగా జాప్యం జరుగుతోందని, వీటి జారీకి దేశాల వారీ పరిమితి ఎత్తేయాలని కోరుతూ వారు పెద్ద

మిగతా 2లో ▶

జగమేమాయ!



సింహాచలం ఇదే గానీ.. అవినీతి, అక్రమాలు, అపచారాల గురించి మాత్రం అడక్కండి !



గర్భగుడి అపచారం కేసులో
విలేకరి కూడా వున్నాడా !



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సింహచలం దేవస్థానంలో జరిగిన అపచారం కేసులో ఈఓ రామచంద్ర మోహన్ కు ముందుకెళ్తే గొయ్యి వెనక్కివెడితే నుయ్యి అనే పరిస్థితి ఎదురైంది. ఒక ప్రక్క ఆలయ సాంప్రదాయాలు కాపాడాలనే ఉద్దేశ్యంతో, మరోప్రక్క తనపై పడిన మచ్చను మాపుకోలేక డైలమాలో పడిపోతున్నారు. దేవాదాయశాఖ కార్యాలయానికి వెళ్లిన ఆయనకు ఈ అపచారం కేసు తలనొప్పిగా మారింది. ఒక ప్రక్క ఒత్తిడులు వొస్తున్నా, ఈ వ్యవస్థని ఒక గాడిలో పెట్టి చెక్ పెట్టాలని శత విధాల ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజభోగం సమయంలో అక్కడే వున్న విలేకరిపై మరింత అనుమానం బలపడుతోంది. ఆ మహిళ ఎవరో, ఏమిజరిగిందో తెలుసుకున్నారో లేదో కానీ, విలేకరి మాత్రం సీసీ కెమెరాల్లో కనబడడంతో కంగుతిన్నాడు. ఈ విలేకరి బేరసారాలాడిన ఆయన అప్పన్న మూడోనేత్రం (సి సి ఫుటేజి) నుండి తప్పించుకోలేక పోయాడు. అపచారం జరిగిన విషయం, ఆలయంలో మహిళ వున్న సంగతి ఆ విలేకరి ప్రత్యక్షంగా చూశారు. అయితే దీన్ని అడ్డం పెట్టుకొని డబ్బు గుంజాలని ప్రయత్నించాడు. విషయం బయటకు వెళ్తే అక్కడ బాధ్యులైన వారందరిపైనా వేటు పడుతుందన్న విషయం ఈ ముదురు విలేకరికి తెలుసు. అందువల్ల రెండు లక్షల రూపాయలు ఇస్తే ఇక్కడితో ఈ విషయం మరిచి పోతానన్నాడు. అయితే లక్ష కన్నా ఎక్కువ ఇచ్చుకోలేమని అక్కడి వారు తెగేసి చెప్పేశారు. అయితే ఈ ముదురు విలేకరి లక్షకు ఒప్పుకోలేదు. ఇంకేముంది మూడురోజుల తరువాత విషయాన్ని బయటపెట్టేశాడు. దీంతో తను కూడా ఉచ్చులో ఇరుకున్నాడు. ఈ ముదురు

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | బుధవారం 21-3-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

అడ్డగోలు అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

ఎం.వి.వి.ఎస్.మూర్తిని ప్రసన్నం చేసుకుంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని జేబులో వుంచు కుంటున్నట్టేనని ప్రవీణ్‌కుమార్ భావించి వుండాలి. లేదంటే ఇటువంటి తప్పిదం చేసి వుండేవారు కాదు. అడ్డగోలు నిర్ణయాలు చేసేటప్పుడు కూడా ప్రవీణ్‌కుమార్ చాకచక్యంగా ఉత్తర్వులు జారీ చేస్తారు. ప్రజలెవరూ ఆక్షేపించడానికి వీలు లేకుండా ఉత్తర్వులు ఇచ్చానని తన ఉత్తర్వులో నమ్మజూపుతారు. ఇప్పుడు ఈ సొరంగ మార్గం కోసం ఇచ్చిన ఉత్తర్వు కూడా అలాంటిదే. ఈ అనుమతివ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్స్ చట్టం 399ని ఈ ఐఏఎస్ అధికారి ఉటంకించారు. అయితే ఈ సెక్షన్‌ని పరిశీలించినప్పుడు ఇటువంటి అనుమతులు ఇవ్వొచ్చని ఎక్కడా లేదు. ఈ సెక్షన్‌లో కేవలం రోడ్డుకు ఇరువైపుల నిర్మించే 'ఆర్కేడ్స్' అంటే రోడ్డుపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి లాంటి వంతెన లాంటి నిర్మాణాలకు సంబంధం ఉంది. దానికి కూడా అనుమతులిచ్చే అధికారం కమిషనర్‌కు లేదు. అయినప్పటికీ జీవీఎంసీ రోడ్డు కింద దాదాపు 806 అడుగుల వెడల్పున తవ్వేసి సొరంగ మార్గం ఏర్పాటు చేయడానికి అనుమతివ్వడం అన్నది ప్రవీణ్‌కుమార్ తన అధికారాన్ని దుర్వినియోగం చేయడం కిందనే వస్తుంది. పైగా సెక్షన్ 399 చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించినట్టుగా స్పష్టం అవుతోంది. ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు ఎంత దారుణంగా వున్నాయంటే తన మంజూరు చేసిన సబ్‌వే ఎంత వెడల్పుండాలో కూడా స్పష్టం చేయలేదు. గీతం యూనివర్శిటీ ఎండాడ గ్రామం సర్వే నెంబరు17లో పబ్లిక్ రోడ్డు గుండా సబ్‌వే నిర్మాణం కోసం అడిగారుగనుక అనుమతినిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసేశారు.

అంతే కాకుండా జి.వో.ఎం.ఎస్.నెంబరు 116, ఎం.ఏ.తేదీ 01.03.2012ను కూడా ఈ అనుమతులకు సంబంధించి ఉత్తర్వుల్లో ప్రవీణ్‌కుమార్ ఉటంకించారు. అయితే ఈ జీవోలో కూడా ఎక్కడా సొరంగ మార్గానికి అనుమతినివ్వొచ్చని చెప్పలేదు.

అంటే ఈ అనుమతులకు వర్తించని చట్టాన్ని, జీవోని ఉటకించి ప్రజలను తప్పుదారి పట్టించారు. గీతం మూర్తి మెప్పు పొందడానికి ఏకంగా సొరంగ మార్గానికే అనుమతినిచ్చేశారు. పైగా ఇటువంటి భారీ అనుమతులు ఇచ్చేటప్పుడు రెవెన్యూ, పోలీసు, ఫైర్ సర్వీస్, ఆర్& బీ, స్థానిక సంస్థలు (ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సెక్షన్స్), ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్స్‌తో కమిటీ ఉండాలి. ఈ కమిటీ ప్రతి మూడేళ్ళకూ తనిఖీలు నిర్వహించాలి. కానీ ప్రవీణ్‌కుమార్ జీవోలో స్పష్టంగా చెప్పిన కమిటీని కూడా నియమించలేదు. ఒక్క సంతకంతో సొరంగమార్గానికి అనుమతినిచ్చి పారేశారు. ఇందులో తవ్వగా వచ్చిన మట్టి ప్రభుత్వ ఆస్తి అవుతుంది. మైనింగ్ శాఖ అనుమతిని కూడా పొందాలి. తవ్విన మట్టి ఎక్కడకు తరలి వెళ్లింది. దీని ఖరీదు ఎంత? మైనింగ్ శాఖ అనుమతి లేకుండా తవ్వితే దానికి పరిహారం చెల్లించాల్సి వుంది. అది కూడా గీతం సంస్థకి వర్తింపజేయలేదు. ప్రవీణ్‌కుమార్ గీతం విషయంలో ఎందుకు ఇంత తలవంచి ఉత్తర్వులు జారీ చేశారో తెలియాల్సి వుంది.

పవన్‌కు నా నంబర్ తెలుసు

అమరావతి: "నాలుగేళ్లు మాతో స్నేహం చేసిన పవన్ కల్యాణ్ ఒక్కరోజులో మారిపోయి అభాం డాలు వేస్తున్నారు. నేను అవినీతికి పాల్పడ్డానని అంటున్నారు. ఆయన దగ్గర ఆధారాలుంటే నేరుగా నాకే ఫోన్ చేసి అడగొచ్చుకదా, పవన్‌కు నా మొబైల్ నంబర్ కూడా తెలుసు కదా.." అని వాపోయారు మంత్రి నారా లోకేశ్! తనపై, తండ్రి చంద్ర బాబుపై జనసేనాని చేసిన సంచలన వ్యాఖ్యలకు ఆలస్యంగా స్పందిం చారు. అమరావతిలోని టీడీ ఎల్పీలో మంగళవారం మీడియాతో మాట్లా డిన లోకేశ్.. పవన్‌కు గట్టికౌంటర్ ఇచ్చేయత్నం చేశారు. "శేఖర్‌రెడ్డి అక్రమాలతో నాకు సంబంధాలున్నా యని పవన్ అంటున్నారు. ఆయన దుమ్మెత్తిపోస్తే నేను దులుపుకోవాలా? నిరాధారమైన ఆరోపణలకు సమాధా నం చెప్పాలా? అయినా పవన్ ద్వంద్వవైఖరి ఇప్పటికే బయటప డింది ఒకసారేమో నాకు శేఖర్ రెడ్డితో సంబంధాలున్నాయన్నారు.. మరుసటి రోజు ఓ టీవీ చానెల్‌లో కూర్చొని 'ఎవరో చెబితే అన్నాన'ని వివరణ ఇచ్చుకున్నారు.


విలేకరి కూడా వున్నాడా ?

(మొదటిపేజీ తరువాయి)

విలేకరిపై అనేక ఆరోపణలు వున్నాయి. తనే ఈవోని అయినట్టు అక్కడి వారందర్నీ భయపిస్తాడట. అంతేకాదు చిల్లర వర్తకం చేసుకొని బతికేవారిని భయపించి వారి నుంచి రోజు వారీ మామూళ్ళు, నెలవారీ మామూళ్ళు దండుకుంటాడట. సమాజాన్ని బాగు చేయాల్సిన ఒక విలేకరి ఇంత ఘోరంగా వ్యవహరిస్తున్నా వారి యాజమాన్యం పట్టించుకోకపోవడం దురదృష్టకరం అని సిబ్బంది వాపోతున్నారు.

జరిగిన అపచారంపై ఇంతవరకూ ఎవరి మీదనూ చర్య లేదు. పత్రికల్లో వస్తున్న వార్తల్ని చూసి దేవదాయశాఖ కమిషనర్ ఈఓపై మండిపడినట్టు తెలిసింది. అయితే నైవేద్యం పెట్టిన ప్రసాదాలపై మూతలు వున్నందు వల్ల గర్భగుడిలో 'మహిళ' వున్నా అపచారం కాదు అని తేల్చేయడానికి ఆలయ పెద్దలు సిద్ధమయ్యారు. మూతలు వుంటే నైవేద్యం పెట్టినట్టు ఎలా అవుతుందని శాస్త్రం ప్రశ్నిస్తోంది. ఇదంతా కాదు కేవలం నిర్లక్ష్యం వల్లే జరిగిందని తేల్చేయడానికి ఆలయ అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే గర్భగుడి లో వున్న ఆ 'మహిళ' ఎవరు? అన్నది ఇప్పటికీ తేల్చనేలేదు.

ప్రపంచంలోనే అతిపొడవైన ఇసుకరాయి గుహ



షిల్లాంగ్ : ప్రపంచంలోనే అతి పొడవైన ఇసుకరాయి(సాండ్‌స్టోన్) గుహను మేఘాలయలో కనుగొన్నారు. కొండల కింద సంక్లిష్టమైన గుహల వ్యవస్థకు ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయ పెట్టింది పేరు. క్రెమ్ పురి అనే గుహను 2016లో కనుగొన్నారు. అయితే అది ఎంత పొడవుంటుందో మాత్రం అప్పుడు గుర్తించలేకపోయారు. ఇటీవలే మేఘాలయ అడ్వెంచర్స్ అసోసియేషన్(మా) బృందం ఆ గుహలో పరిశోధనలు చేపట్టి దీని లెక్క తేల్చింది. ఈ భూగర్భ గుహ ఏకంగా 24,583 మీటర్లతో ప్రపంచలోనే అతి పొడవైన ఇసుకరాయి గుహగా రికార్డు సృష్టించింది. 18,200 మీటర్ల పొడవుతో వెనిజులాలోని సాండ్‌స్టోన్ గుహే ఇప్పటివరకూ ప్రపంచంలోని అతి పొడవైన గుహ. ఇప్పుడు దీనికంటే మరో 6 వేల మీటర్ల కంటే ఎక్కువ పొడవుతో క్రెమ్ పురి కొత్త రికార్డును సొంతం చేసుకుంది. ఫిబ్రవరి 5 – మార్చి 1 మధ్య అక్కడ 'మా' బృందం పరిశోధనలు చేపట్టి దీని పొడవును లెక్కించింది. ఇక జనరల్ కేటగిరిలో ఇది భారత్‌లో రెండో అతి పొడవైన గుహగా రికార్డు సృష్టించింది. ఇదే మేఘాలయ రాష్ట్రంలో 31 కి.మీకంటే ఎక్కువ పొడవుతో లైమ్‌స్టోన్(సున్నపురాయి) క్రెమ్ లియాత్ ప్రా–ఉమిమ్–లబిత్ గుహ మొదటి స్థానంలో ఉంది. తాజాగా గుర్తించిన ఈ గుహలో 66–76 మిలియన్ ఏళ్ల క్రితం నాటి డైనోసార్ల శిలాజాలు, ఇతర సరిసృపాల అవశేషాలు ఉన్నట్లు 'మా' బృందం గుర్తించింది. మొత్తం 30 మంది సభ్యులుగల ఈ బృందంలో యూకే, ఐర్లాండ్, ఆస్ట్రియా, రొమానియా, స్విట్జర్లాండ్, పోలాండ్, నెదర్లాండ్ దేశాలకు చెందిన కేవర్లు ఉన్నారు.

అవిశ్వాసానికి అడ్డుపుల్లలు

(మొదటిపేజీ తరువాయి)

వాయిదా పడింది. సభ ప్రారంభకాగానే కావేరీ అంశంపై అన్నాడీఎంకే, రిజర్వేషన్ల పెంపు అంశమై తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు, అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని తెలుగుదేశం, వైసీపీ ఎంపీలు పట్టుబడడంతో గందరగోళం నెలకొంది. స్పీకర్ ఎంత చెబుతున్నా సభ్యులు వినకపోవడంతో పాటు స్పీకర్ పోడియం వద్దకు దూసుకువెళ్లి ఆందోళన తీవ్రతరం చేశారు. దీంతో విసిగిపోయిన స్పీకర్ సభను మధ్యాహ్నం12 గంటల వరకు వాయిదా వేశారు.అనంతరం 12 గంటలకు ప్రారంభమైన సభలోనూ తమిళనాడు, తెలంగాణ ఎంపీల తీరు మారలేదు. మళ్లీ ఆందోళన బాట పట్టారు. దీంతో గందరగోళం మధ్యే కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈసందర్భంగా ఇరాక్‌లో భారతీయుల విషయమై కీలక ప్రకటన చేశారు. ఇరాక్‌లో చనిపోయిన 39 మంది భారతీయులేనని స్పష్టం చేశారు. డీఎన్ఏ రిపోర్టులు రుజువు చేశాయని పేర్కొన్నారు. దీనిపై ఇరాక్ ప్రభుత్వం త్వరలోనే ప్రకటన చేస్తుందని పేర్కొన్నారు.ఆమె ప్రసంగం ఒక వైపు సాగుతున్నప్పటికీ సభ్యులు అరుపులు,కేకలు వేస్తూ , స్పీకర్ వెల్‌లోకి వెళ్తూ హడావిడీ చేశారు. దీంతో లోక్ సభ స్పీకర్ మళీ అసహనాన్ని ప్రకటించారు. సభ ఆర్డర్‌లో లేకపోవడం వలన అవిశ్వాసం టేకప్ చేయలేమంటూ ఆమె ప్రకటన చేస్తూ సభను బుధవారంకు వాయిదా వేశారు. దీంతో రెండో రోజు సభలో కూడా ఏపీ ఎంపీలకు పార్లమెంట్‌లో భంగపాటు తప్పలేదు.

గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు నిరసన

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందంటూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేపట్టారు. గాంధీ విగ్రహం వద్ద ఎంపీలందరూ ప్లకార్డులు పట్టుకుని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏపీ సమస్యల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఆందోళనల మధ్యే బడ్జెట్‌ను ఆమోదింప చేసుకున్న కేంద్రం.. అవిశ్వాస తీర్మానానికి మాత్రం అడ్డంకులు సృష్టిస్తోందని అనంతపురం జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎంపీలు నిరసన నినాదాలు చేశారు.

అమెరికాలో భారతీయుల ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అమెరికాలో ఉంటున్న భారత సంతతి వ్యక్తులు చాలా మంది గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుని వేచి చూస్తున్నారు. దేశాల వారీ కోటా వల్ల పెద్ద ఎత్తున వీరి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధికంగా హెచ్1–బీ వీసాలపై అమెరికా వెళ్లి గ్రీన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి నష్టం కలుగుతోందని, సంవత్సరాల తరబడి గ్రీన్‌కార్డుల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. దేశాల వారీ కోటాను ఎత్తేయాలని అక్కడి భారతీయులు ఆయా ప్రాంతాల్లోని శాసనకర్తల మద్దతు కోరుతూ ర్యాలీలు చేశారు. ముఖ్యంగా అర్కాన్సాస్, కెంటుస్కీ, ఓరెగావ్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. దేశాల వారీ కోటా వల్ల ప్రవాస భారతీయులు ఇబ్బం దులకు గురవుతున్నారని, ఈ విషయంపై అమెరికన్లకు, శాసనకర్తలకు అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు ర్యాలీ నిర్వహకులు తెలిపారు. ఎప్పుడో లిండన్ జాన్సన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ నిబంధనను పెట్టారని, ఈ కాలానికి ఇది ఏమాత్రం సరిపోదని అభిప్రా యపడ్డారు. లిండన్ జాన్సన్ 1963 నుంచి 1969వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. కెంటుస్కీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ర్యాలీలో దాదాపు 300మంది గ్రీన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న భారతీయ నిపుణులు పాల్గొన్నారు.

ఎస్.ఎల్. నెం. 250/2016/సీ.స
తేది : 27-02-2018

జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ నాదేండ్ల వెంకట రత్నం తండ్రి జనార్ధనరావు గారు ఈ క్రింద తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము
రేసపువానిపాలెం	17/4C1	439.68 చ. మీటర్లు
	20/1	166.19 చ. మీటర్లు
		605.87 చ. మీటర్లు

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి.సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము, విశాఖపట్నం

24న టీటీడీసీలో జాబ్‌మేళా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24న పెందుర్తిలో గల టీటీడీసీ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిం చనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజర్ సాయి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. నెల్లూరు శ్రీసిటీలోని రైజింగ్ స్టార్ మొబైల్ ఇండి యా లిమిటెడ్ సంస్థలో అసెంబ్లింగ్ టెక్నీషియన్లుగా పనిచేసేం దుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పది, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన 19నుంచి 27ఏళ్ల వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని తెలిపారు. పూర్తివివరా లకు 73308 94009, 99593 61548 నెంబర్లను సంప్రదిం చాల్సిందిగా కోరారు.

డీసీఐ ప్రైవేటీకరణ ఉపసంహరించు కోవాలి

యూనియన్ గౌరవ అధ్యక్షుడు పద్మనాభరాజు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) పెట్టుబడులను ఉపసంహరించి, సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే యోచన విరమించాలని డీసీఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వీవీఎస్. పద్మనాభరాజు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అయితే సంస్థ ఆస్తులను మదింపు చేయడానికి ముంబైకి చెందిన ప్రోటోకాల్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ ఎస్సెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నియమించిన వ్యక్తి డీసీఐకు రావడంతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల జీవితాలతో కేంద్రం ప్రభుత్వం ఆటలాడుకుంటుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడమే లక్ష్యంగా కేంద్రం పనిచేయడం దారుణమని మండిపడ్డారు. ఆస్తులను మదింపు చేయడానికి కేంద్రం ఒకరికి పంపిందని, దీనర్థం సంస్థను అమ్మేందుకు సిద్ధంగా వున్నామని చెప్పడమేనన్నారు. ప్రతిష్టాత్మకంగా దేశంలో అనేక డ్రెడ్జింగ్ పనులు నిర్వహించి, కోట్ల పెట్టుబడులను డీసీఐ ఆకర్షిం చిందన్నారు. విశాఖపట్నం అభివృద్ధిలో భాగమైన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలి అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో డీసీఐ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వెంకటరావు, సిటూ నాయకులు జగన్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



డీసీఐ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

21 నుంచి హోదా, జోన్ కోసం మహా పాదయాత్ర

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రైల్వేజోన్, ప్రత్యేక హోదా ప్రకటించాలని కోరుతూ ఈ నెల 21వ తేదీ నుండి 29 వరకు నగరంలో మహాపాదయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్కేఎస్వీ కుమార్ తెలిపారు. ఈ మేరకు జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ పార్కులో పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు హాజరౌతున్నారని పేర్కొన్నారు. గత నాలుగేళ్ళుగా బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, విశాఖపట్నంకు రైల్వేజోన్ కల్పిస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని చెప్పి చివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయ కుండా ఆంధ్రా ప్రజలను మోసగించిందని మండిపడ్డారు. గత మూడు రోజుల నుండి పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానికి మెజార్టీ సభ్యుల ఆమోదం వున్నప్పటికి బీజేపీ చర్చకు రాకుండా కుట్ర పన్నుతోందని ఆరోపిం చారు. బీజేపీ చేసిన మోసాలకు వ్యతిరేకంగా నగరంలో 72వ వార్డుల్లో ప్రజలను చైతన్య పరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండ గట్టేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆర్కేఎస్వీ కుమార్ కోరారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఆటోలపై అదనపు భారం రద్దు చేయాలి

ఏఐటీయూసీ నాయకులు డిమాండ్



నినాదాలు చేస్తున్న ఆటో కార్మికులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆటోలకు రాష్ట్రప్రభుత్వం విధిస్తున్న లైట్ టాక్స్ ప్రతిపాదనను విరమించుకోవాలని విశాఖపట్నం జిల్లా ఆటోరిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.కె. రెహ్మాన్ డిమాండ్ చేశారు. జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ పార్కులో మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరిగా ఆటోలకు లైట్ టాక్స్‌ను ఎత్తివేసి టాక్స్ ను రోజు వారి రూ. 50 ఆపరాధ రుసుము తీసివేయాలని అన్నారు. నూతన రవాణా భద్రతా చట్టం 2014ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అలాగే డీజిల్, పెట్రోల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఇటువంటి అదనపు వ సూళ్ళ వలన ఆటోకార్మికులపై అదనపు భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాయిత సింహాద్రి, డి. రామబాబురెడ్డి, టి. గురునాథ్, సిహెచ్. సాయికుమార్, కోనశ్రీను, శ్రీను, నాయుడు, పాత్రపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిచ్చుకలను పరిరక్షించుకుందాం

డాక్టర్ సూరపనేని విజయకుమార్

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: చిన్నప్పటి నుండి మనతో పాటు కిచకిచమంటూ సందడిచేసే పిచ్చుకలను పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పర్యావరణ మార్గదర్శి వైశాఖి అధ్యక్షుడు సూరపనేని విజయకుమార్ కోరారు. విశాఖపౌర గ్రంథాలయంలో మంగళవారం ప్రపంచ పిచ్చుకల పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 4వ తేది నుండి నగరంలో అనేక విద్యాసంస్థలు, మహిళా సంఘాలకు, గృహసముదాయాలకు పిచ్చుకల సంరక్షణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిచ్చుకలు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో గల మానవ ఆవాసాలతో గట్టి సంబంధాన్ని కలిగి వుంటాయన్నారు. నానాటికి పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం వలన అంతరించుకుపోతున్న పిచ్చుకలను ఇతర పక్షులను కాపాడుకుని భావి తరాలకు ఫోటోల్లో కాకుండా వాటిని నేరుగా చూపించుకునేలా కృషి చేయాలన్నారు. దాని కోసం అనేక కార్యక్రమాల్లో మట్టి గూళ్ళు, కొబ్బరి బొండాలతో గూళ్ళు, వెదురుతో తయారు చేసేందుకు అవసరమైన అవగాహనతో పాటు వాటిని పంపిణీ చేస్తున్నామన్నారు. భవిష్యత్తు తరాలకోసం జీవవైవిధ్యాన్ని కాపాడవలసిన అవసరాన్ని దాటి చెప్పడమే తమ సంస్థ ధ్యేయమని తెలిపారు. అనంతరం కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేసి, మట్టి గూళ్ళను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ రామగోపాల్, డాక్టర్ ఉషా గజపతి రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు లలితా, రాంబాబు, కత్తి పద్మ, రాజేశ్వరి, శిరిషా, సుష్మా తదితరులు పాల్గొన్నారు.



పిచ్చుక గూళ్ళు చూపిస్తున్న విజయకుమార్, తదితరులు

24న వినియోగదారుల హక్కులు, సమస్యలపై శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, సామాజిక కార్యకర్తలకు ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 9.30గంటలకు సిటిజన్ కార్యాలయంలో సమావేశహాలులో శిక్షణ ఇవ్వను న్నట్లు ఐడియా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో వినియోగదారుల రక్షణ చట్టం బిల్లు-2018, ఆన్‌లైన్ మార్కెటింగ్ మోసాలు,పరిష్కారాలు, వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, జాతీయ, రాష్ట్ర, జిల్లా వినియోగదారుల ఫోరాల తీర్పులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు - మోసాలు, వివాదాల ప్రత్యామ్నాయ పరిష్కారాల వేదికలు తదితర అంశాల గురించి శిక్షణ వుంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఉద్యమ బలోపేతంలో భాగంగా ఐక్య వేదిక పూర్తి స్థాయి కమిటీ నియామకం జరుగుతుంది. శిక్షణకు జిల్లాలోని వినియో దారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హాజరు కావల సిందిగా కోరారు. శిక్షణకువిధమైన రుసుము చెల్లించనవసరం లేదన్నారు. మరిన్ని వివరాలకు 9440326761,9247166511 నెంబర్లకు సంప్రదిం చ వచ్చని తెలిపారు.

బకాయి జీతాలు చెల్లించాలి

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేశారు. విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బందికి నెలల తరబడి కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదు. కాంట్రాక్టర్లు ప్రభుత్వ జీవో ప్రకారం కనీసవేతనాలు చెల్లించకుండా అతితక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. ఇవికూడా నెలల తరబడి చెల్లించడం లేదని, గత డిసెంబర్ నుండి ఇప్పటివరకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ప్రతినెల జీతం తీసుకుంటున్న ఇంట్లో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అటువంటిది 4నెలల నుండి జీతాలు లేకపోతే వీరు ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు, రవాణా ఖర్చులు ఎలా భరించాలని ప్రశ్నించారు. వీరికి వెనువెంటనే జీతాలు చెల్లించాలని విమ్స్ యాజమాన్యం మాత్రం కాంట్రాక్టర్లకు జీతాలు సక్రమంగా చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవడం లేదన్నారు. తక్షణమే బకాయిపడ్డ జీతాన్ని చెల్లిం చాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాం.

బీజేపీ నుంచి ఆడారి కిషోర్‌ను తొలగిస్తున్నాం

- నగర అధ్యక్షుడు నాగేంద్ర

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న ఆడారి కిషోర్ కుమార్ అను వ్యక్తి గత కొద్దికాలంగా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నందున్న ముఖ్య నాయకుల సమక్షంలో తొలగించడం జరిగిందని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం. నాగేంద్ర పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పార్టీ సిద్ధాంతాలకు, విధివిధానాలకు వ్యతిరేకంగా బీజేపీ కండువా వేసుకుని జెండాలు పట్టుకుని నడిరోడ్లపై నినాదాలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న నేపథ్యంలో తొలగించామని వెల్లడించారు. ఇకనుండి ఆడారి కిషోర్ కుమార్‌కు బీజేపీకు ఎటువంటి సంబంధం లేదని, అందువలన పార్టీ కార్యకర్తలు ఎవరు అతను చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనకూడదని తెలియజేశారు.

26వ వరకు టెర్రా వర్క్‌షాప్



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ స్కల్ప్చర్ సెంటర్ లో టెర్రా వర్క్‌షాప్ మంగళవారం జరిగింది. నాగరికత నుండి మట్టి ముద్దలతో ఏదొక రూపాన్ని నిర్మించి తయారు చేయడాన్ని టెర్రా కొట్టా అని అంటారని ఆచార్యులు వి. రమేష్ తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందటం వలన ఫైబర్, రబ్బర్ వంటి వివిధ రకాలైన విషపూరితమైన మెటీరియల్స్‌తో బొమ్మలను రూపొందించడం జరుగుతుందన్నారు. అయితే దీనికి భిన్నంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ విభాగంలో మాస్టర్స్, బ్యాచలర్స్, 22 మంది విద్యార్థులతో అంతరించుపోతున్న టెర్రా కొట్టా బొమ్మలను వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నంలో 8 రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకు వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

31వ వార్డులో ఉగాది పురస్కారాలు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నగరంలో 31వ వార్డులో ఎన్టీఆర్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వార్డు కార్యాలయంలో ఉగాది పురస్కారాలను పలువురుకు అందజేశారు. కెవిఎస్ఎం పాఠశాల అసిస్టెంట్ శారద గాయిత్రి, ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ నందిని సాహు, జీవిఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎల్లజాయి, ఎల్ఎల్ఎఫ్ ఆర్‌పి 1,2 ఎస్. నాగమణి, త్రివేణి, జీవిఎంసీ పిహెచ్ వర్కర్ ఎం. సర్వసతి లకు ఉగాది పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొగినేని సాంబశివరావు,కట్టుమూరి ప్రసాద్, దుప్పి కాశీప్రసాద్, పన్నం వెంకట రమణారావు, గుత్తి అప్పారావు రెడ్డి, ముక్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శశికళ భర్త ఎం.నటరాజన్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

జయలలితకు కొన్నాళ్ల పాటు రాజకీయ సలహాదారుగానూ ఆయన వ్యవహరించారు.

శశికళకు అత్యవసర పెరోల్ మంజూరు...

ప్రస్తుతం పరప్పన అగ్రహార జైల్లో ఆదాయానికి మించిన ఆస్తుల కలిగున్నారన్న కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్న వీకే శశికళకు పెరోల్ మంజూరైంది. శశికళ భర్త నటరాజన్ తెల్లవారుజామున చెన్నై అపోలో ఆసుపత్రిలో కన్నుమూయగా, తనకు పెరోల్ ఇవ్వాలని శశికళ దాఖలు చేసిన పిటిషన్‌ను మానవతాదృక్పథంతో పరిశీలించిన న్యాయమూర్తి పెరోల్ మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఆమె జైలు నుంచి బయటకు వస్తుందని, ఆపై నేరుగా చెన్నై చేరుకుంటారని, రేపు తంజావూరులో జరిగే భర్త నటరాజన్ అంత్యక్రియల్లో పాల్గొంటారని తెలుస్తోంది. కాగా, ఆమెకు ఎన్ని రోజుల పెరోల్ మంజూరుయిందన్న విషయంపై స్పష్టత రాలేదు. న్యాయమూర్తి ఆదేశాలను కాగితాల రూపంలో కోర్టు నుంచి తీసుకెళ్లి జైలు అధికారులకు అందించి, లాంఛనాలు పూర్తి చేసేందుకు మధ్యాహ్నం వరకూ సమయం పట్టవచ్చని శశికళ తరపు న్యాయవాదులు వెల్లడించారు.

భారత్‌కు రానంటే రాను

(మొదటిపేజీతరువాయి)



సమాధానంలో మోదీ పేర్కొన్నా రు. భార త్‌కు తిరిగి రావడానికి తిరస్కరిస్తూ తన భద్రత, పారదర్శక దర్యాప్తు నిర్వహించే విషయంలో తాను లేవనెత్తిన ప్రశ్నలకు సీబీఐ ఇంత వరకు సమాధానమే ఇవ్వని విషయాన్ని గుర్తు చేశారు.

అందుకే రాలేను....

సిబిఐకి మెహుల్ ఛోక్సీ లేఖ

భారత్‌లో తన ఐ34.4 కోట్లకు ముప్పు ఉందని పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో నిందితుడైన మెహుల్ ఛోక్సీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు విదేశాల నుండి సిబిఐకి ఛోక్సీ ఒక లేఖ రాశారు. దర్యాప్తుకు హాజరుకావాలంటూ సిబిఐ ఇచ్చిన నోటీసుకు ఛోక్సీ స్పందిస్తూ, అసంబద్ధమైన ఆరోపణలతో భారత్‌లో తన వ్యాపారాలను ఆపవలసి వచ్చిందన్నారు. దాంతో తనకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. ప్రస్తుతం విదేశాల్లో తన వ్యాపార కార్యకలాపాల చూసుకోవడంతో పాటు పలు అనారోగ్యసమస్యలతో భారత్‌కు రాలేకపోతున్నానని లేఖలో పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ సిబిఐ నోటీసులకు స్పందిస్తూనే ఉన్నానని, అయితే తాను ప్రస్తావించిన విషయాలపై ఇంతవరకు ఎలాంటి సమాధానం రాలేదని ఆరోపించారు. దీంతో భారత్‌లో తన భద్రతకు ముప్పు ఉందనే భయం మరింత తీవ్ర స్థాయికి చేరుకుందన్నారు. మీడియా కూడా తనపై అనేక అసత్యపు ఆరోపణలను ప్రచారం చేస్తోందని తెలిపారు. తన పాస్‌పోర్ట్ రద్దయ్యాకే బదులు, సిబిఐ పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని, అయినా అధికారుల వల్ల తాను విచారణకు హాజరు కాలేకపోతున్నానని ఛోక్సీ సిబిఐకి పంపిన లేఖలో పేర్కొన్నారు.

మరో బ్యాంక్ మోసం

(మొదటిపేజీ తరువాయి)

నేర కుట్ర, మోసం, ఫోర్జరీ, నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు నమోదు చేసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గుప్తా, పీకేఎస్ కృష్ణ కుమార్‌లతోపాటు ఆకేషన్ సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపైనా, కంపెనీ ఇద్దరు డైరెక్టర్లు కపిల్ గుప్తా, రాజ్ కుమార్ గుప్తా పేర్లను కూడా చార్జిషీట్‌లో చేర్చింది. కాగా ఈ స్కాముకు సంబంధించి 2016, జనవరిలో సీబీఐ కేసులు నమోదు చేసింది. వెండి ఆభరణాలు, ఆర్టికల్స్, డైమండ్, బంగారు ఆభరణాలు, ఇమిటేషన్ జ్యువెలరీ ఆభరణాలు, ఐపోకాలు వస్తువుల తదితర అంశాలపై రిటైల్ వ్యాపారం చేసే ఆకేషన్ సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బ్యాంకును మోసం చేసిందన్న ఆరోపణలపై ఈ నమోదు చేసింది. న్యూఢిల్లీ శాఖలోని కమలా నగర్‌లో బ్రాంచ్ ప భాతాల ద్వారా సుమారు రూ.68.38 కోట్ల చెల్లించిందని సీబీఐ అధికార ప్రతినిధి అభిషేక్ దయాల్ తెలిపారు.

పవన్ విమర్శలు తీవ్రమైనవి

(మొదటిపేజీ తరువాయి)

మేలు చేయాలని పవన్ భావిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఎప్పుడో ఏళ్ల క్రితం గోద్రా ఘటనలు జరిగినప్పుడు అప్పట్లో గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోదీని తాను విమర్శించానని, అది అప్పటికి పరిమితమని, ఆ లాజిక్ ఇప్పుడు పని చేయదని చెప్పారు. ప్రధానిగా ఉన్న మోదీ, నాటి తన వ్యాఖ్యలను గుర్తుంచుకుంటారని కూడా భావించడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తప్పుకొట్టాలని నేతలకు సూచించారు. అవిశ్వాసంపై అన్నిపార్టీల నేతలతో మాట్లాడి మద్దతు కోరుతాను.. ఆంధ్రప్రదేశ్‌కు సహకరించమని అడుగుతానని తెలిపారు. వైకాపా, జనసేన తదితర విమర్శలు చేస్తూ... మోదీపై తాను వాలనివ్వడం లేదని దుయ్యబట్టారు. ఎవరేం చేస్తున్నారు.. ఏ పార్టీ ఏం చేస్తోంది.. నిన్న ఏం మాట్లాడారు.. ఈ రోజు ఏం మెలుపుతున్నారనేది ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. నిన్న పార్లమెంటులో రెండు పార్టీలు ఏ విధంగా వ్యవహరించాయో ప్రజలు గమనించారని సీఎం అన్నారు. రోజా ఆరోపణలు ప్రజలు గమనించాలని.. సమయం సందర్భాన్ని బట్టి వ్యవహరించాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సమస్యను పక్కదారి పట్టించడం, తెదేపాపై బురద జల్లడం ఒక పద్ధతి ప్రకారం మూడు పార్టీలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. భాజాపా, వైకాపా, జనసేన మూడు పార్టీలూ ఆడతాయి ఒక్కటేనని.. తెదేపాపై బురద జల్లడమే సింగిల్ పాయింట్ అజెండాగా పెట్టుకున్నాయన్నారు. వైకాపా, జనసేన పార్టీలు భాజాపాకి కోవర్టులుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. పోలవరం పునరావాసం ఇవ్వమని కేంద్రం చెప్పినట్లు, తామే చేస్తామని ముందుకొచ్చినట్లు పవన్ కల్యాణ్ అనడం పచ్చి అబద్ధమని సీఎం అన్నారు. పవన్ కల్యాణ్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని.. ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఏ ఒక్కరూ తన పాలనపై సంతృప్తిగా లేరని.. అందరూ మోదీపట్ల సంతృప్తిగా ఉన్నారని జగన్ అంటున్నారని ముఖ్యమంత్రి ఎద్దేవాచేశారు. రాష్ట్రానికి న్యాయం చేయమనే తాము అడుగుతున్నామని.. ఇందులో తప్పేమిటని సూటిగా ప్రశ్నించారు. తాము యుద్ధం చేయడం లేదని.. ధర్మం కోసం పోరాడుతుంటే మీకు యుద్ధంలా కనిపిస్తోందా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం చూపే శ్రద్ధ, చట్టం అమలు పట్ల వారి దృష్టి ఐదేళ్ళా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ కీలక సమయంలో పవన్ ఆరోపణలు ఎందుకు చేస్తున్నారు? ఎవరు చేయిస్తున్నారు అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. హోదా గురించి మోదీ చెప్పలేదని.. యూపీఏ చెప్పిందని పవన్ అనడం వెనుక అర్థం ఏమిటని.. ఆయన ఎవరికి కొమ్ము కాస్తున్నారు, ఎవరి లాభాల కోసం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. మూడు పార్టీల రహస్య ఒప్పందం.. అన్నీ ఒకటేగా తయారు అవుతున్నాయని ఆరోపించారు. పార్లమెంటులో ఎంపీలు నిర్వహిస్తున్న పోరాటానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీలు నిర్వహిస్తున్న ఆందోళనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. వారి ఆందోళనకు మద్దతు పలకాల్సిన అవసరం ఉందని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరఋతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం
శు. చవితి ఉ. 3:28 వరకు
భరణి సా. 6:51 వరకు
వర్జ్యం శేషం ఉ. 6:37 వరకు
దు.ము. ప.11-35 నుండి 12-33 వరకు
రా.కా. ప. 12-00 నుండి 1-38 వరకు

విశాఖపట్నం
బుధవారం 21-3-2018

పుతిన్ ఘన విజయం

పుతిన్ ఇంకా ఆరేండ్లు, అంటే 2024 వరకు రష్యా అధ్యక్షుడిగా ఉంటారు. రష్యా రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తానని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతానని ఆయన కొత్తగా ఎన్నికైన సందర్భంగా ప్రకటించారు. లిబియాతో సహా పాత సోవియెట్ అనుకూల రాజ్యాలలో పట్టు కోసం కూడా ఆయన ప్రయత్నిస్తారు. మధ్య ఆసియాలో రష్యా ప్రాబల్యం చెక్కుచెదిరే విధంగా లేదు. రష్యా, అమెరికాలో మాదిరిగానే యూరప్‌లో జాతీయవాదశక్తులు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో యూరోపియన్ జాతీయవాద పోకడలకు ప్రతిగా రష్యా, చైనా దేశాలలో బలమైన నాయకులు ఆవిర్భవించారు. రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరో పర్యాయం ఘన విజయం సాధిస్తారనేది ప్రపంచమంతా ఊహించిందే. ప్రపంచంలో రష్యాను ఒక ప్రధాన శక్తిగా నిలుపు తున్నందుకు రష్యాలో ఆయనకు తిరుగులేని మద్దతు లభిస్తున్నది. 76.6 శాతం ఓట్లు పొందిన పుతిన్‌కు దరిదాపులలో ప్రత్యర్థులు అంటూ లేరు. పుతిన్ తరువాత రెండవ స్థానంలో నిలిచిన పావెల్ గ్రడినిన్‌కు 11.8 శాతం ఓట్లు లభించాయి. మూడు, నాలుగవ స్థానాల్లోని అభ్యర్థులకు లభించిన ఓట్లు నామమాత్రమే. పుతిన్ అధ్యక్ష పదవికి పోటీ చేయడం ఇది నాలుగవ సారి. దేశాధ్యక్ష పదవికి రెండు పర్యాయాలకు మించి పోటీ చేయకూడదనే నిబంధన ఉండటంతో ఆయన 1999 నుంచి అధ్యక్ష, ప్రధాని పదవులకు పోటీ చేస్తూ దేశంలో తిరుగులేని అధికారాన్ని చలాయిస్తున్నారు. రష్యన్లు సోవియెట్ పాలనలో స్టాలిన్ తరువాత ఇంత సుదీర్ఘ కాలం ఏలిన నేతను చూడటం ఇదే మొదటిసారి. ప్రధాన ప్రత్యర్థిని ఎన్నికలలో పోటీ చేయకుండా నిషేధించారనే విమర్శ ఒకటి పుతిన్‌పై ఉన్నది. అయితే ఆ ప్రధాన ప్రత్యర్థి రంగంలో ఉన్నప్పటికీ, పుతిన్ గెలిచేవారనేది ఆయనంటే గిట్టని యూరోపియన్ రాజకీయ విశ్లేషకులు కూడా అంగీకరిస్తారు. తమ వ్యతిరేక దేశాల నాయకులలో అవలక్షణాలను ఆపాదించి, బదనాం చేయడం యూరోపియన్ పత్రికలకు అలవాటే. రష్యా ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ప్రచారం కూడా జోరుగా సాగుతున్నది. పుతిన్‌ను నాటో దేశాల నాయకులెవరూ వెంటనే అభినందించడం లేదు. ఎవరు ఏమన్నా రష్యాలో పుతిన్‌కున్న ప్రతిష్ఠ కాదనలేనిది. ఆయన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా గెలిచారనేది వాస్తవం. సోవియెట్ యూనియన్ కుప్పకూలిన తరువా త, అక్కడ అమెరికా అనుకూల శక్తులదే పెత్తనం నడిచేది. రష్యా నుంచి విడిపోయిన సోవియట్ రిపబ్లిక్‌లలో అమెరికా సైన్యాలు తిష్టవేశాయి. ఒకప్పు డు అగ్రరాజ్యమైన తమకు ఈ గతి పట్టింది కదా అని రష్యా ప్రజలు కుమిలిపోతున్న దశలో పుతిన్ అధికారానికి వచ్చారు. కమ్యూనిస్టు పార్టీ శిథిలాల లో నుంచి ఎదిగిన జాతీయవాద దృక్పథం కలిగిన మాజీ గూఢచారులు, నాయకులు, ఇతర రంగాల వారు ఏకమైన నేపథ్యంలో వారి ప్రతినిధిగా పుతిన్ అధికారాన్ని చేపట్టగలిగారు. అధికారానికి వచ్చిన తరువాత ఆయన ఆర్థిక సంక్షోభంలో ఉన్న రష్యాను గట్టెక్కించారు. మరోవైపు అగ్రరాజ్యమైన అమెరికాను తన పొరుగుదేశాలలో స్థానం లేకుండా చేశారు. క్రమంగా రష్యాను మళ్ళా ప్రాబల్య రాజ్యంగా తీర్చిదిద్దారు. కృత్రిమ ఉద్యమాలు నడిపించడం, ప్రభుత్వాలను కూలదోయడం నాటో దేశాలకు అలవాటే. కానీ అంతే దృఢంగా, దురుసుగా పుతిన్ వ్యవహరించడం యూరప్ దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోయాలని అమెరికా తన సేనలను పంపినప్పుడు, రష్యా రంగంలోకి దిగి అడ్డుకున్నది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు ముందు పరిణామాలు గమనార్హమైనవి. గూఢచారిపై దాడి కేసులో రష్యాను పశ్చిమ యూరప్ దేశాలు రష్యాను దాదాపుగా బహిష్కరించాయి. మరోవైపు అమెరికా ఎన్నికలలో తలదూర్చార నే ఆరోపణలతో రష్యా ప్రముఖులపై ఆంక్షలు వచ్చి పడ్డాయి. ఇవన్నీ పుతిన్‌ను బలహీనపరుచలేదు సరికదా, రష్యా ప్రజలలో ఆయన స్థానాన్ని మరింత సుస్థిర పరిచాయి. ఏ నాయకుడైనా దేశాన్ని బలంగా తీర్చిదిద్దితే, ప్రజల జీవన స్థితిగతులను మారిస్తే, ఎన్నిక కాకపోవడమంటూ ఉండదన దానికి పుతిన్ ప్రాభవం ఉదాహరణ. పుతిన్ ఇంకా ఆరేండ్లు, అంటే 2024 వరకు రష్యా అధ్యక్షుడిగా ఉంటారు. రష్యా రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తానని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతానని ఆయన కొత్తగా ఎన్నికైన సందర్భంగా ప్రకటించారు. లిబియాతో సహా పాత సోవియెట్ అనుకూల రాజ్యాలలో పట్టు కోసం కూడా ఆయన ప్రయత్నిస్తారు. మధ్య ఆసియాలో రష్యా ప్రాబల్యం చెక్కుచెదిరే విధంగా లేదు. రష్యా, అమెరికాలో మాదిరిగానే యూరప్‌లో జాతీయవాదశక్తులు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో యూరోపియన్ జాతీయవాద పోకడలకు ప్రతిగా రష్యా, చైనా దేశాలలో బలమైన నాయకులు ఆవిర్భవించారు. పుతిన్‌కు తోడు, రష్యాలో జిన్‌పింగ్ మరింత బలపడ్డారు. ట్రంప్ ఇప్పుడున్న అంతర్జాతీయ వ్యవస్థల పట్ల ఏ మాత్రం గౌరవం చూపడం లేదు. అమెరికా బలహీనపడే కొద్దీ ట్రంప్ విధానాలు బలపడుతయి. చైనా ఆర్థిక- సైనిక శక్తిగా బలపడుతున్నది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతం మొదలుకొని, దక్షిణాసియా, ఆఫ్రికా వరకు తన ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నది. బలమైన నాయకులు పుట్టుక రావడం వల్ల ఆయా దేశాలు బలపడటం బాగానే ఉంటుంది. కానీ అంతరంగికంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం కావడం లేదు. ప్రపంచీకరణ విధానాలు కొద్దీ ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బలహీన దేశాలు తమ ప్రయోజనాలు కాపాడుకోవడం కష్టమవుతుంది. అంతర్జాతీయ వ్యవస్థలు కూడా బలహీనపడుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జాతీయవాదశక్తులు బలపడేలోగా అంతర్జాతీయ వ్యవస్థలను బలోపేతం చేయడం అవసరం. లేకపోతే బలమైన రాజ్యాల మధ్య ప్రపంచ దేశాలు తల్లడిల్లిపోతాయి.

పశ్చాత్తాపం లేని ప్లీనరీ




ప్రజల ఆకాంక్షల కనుగుణంగా తాము పని చేయనందున ఓడిపోయామంటున్న రాహుల్ సరళీకరణ విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న నిజాన్ని ఎందుకు స్వీకరించలేకపోతున్నారు? దేశంలో మతతత్వానికి కొమ్ములు రావడానికి కాంగ్రెస్ విధానాలే కారణం. కాంగ్రెస్ అనుసరించిన సరళీకరణ విధానాలతో ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తిని ఉపయోగిం చుకుని బీజేపీ అధికారంలోకి వచ్చింది.

దేశ రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తున్న వేళ ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు దేశానికే కాదు ఆ పార్టీకి కూడా దిశానిర్దేశం చేయడంలో విఫలమైనాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌కు అధ్యక్షుడ య్యాక ఇది తొలి ప్లీనరీ కావడంవల్లా, వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్ని కలకు, అంతకుముందే రాజస్థాన్, మధ్యప్రదేశ్, తది తర రాష్ట్రాల అసెంబ్లీ లకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ ప్లీనరీకి ప్రాధాన్యత ఏర్పడింది. 2019 సార్వత్రిక ఎన్నికల కు పార్టీని సన్నద్ధం చేయడానికే మార్గ దర్శనం చేసేందుకు, ఉద్దేశించిన భేటీలని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసినందున కూడా దీనికి ప్రాధాన్యత మరింత పెరిగింది. ప్లీనరీ వేదికపై సోనియా, రాహుల్ సహా పలువురు సీనియర్ నాయకుల ప్రసంగాల్లో, తీర్మానాల్లో రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ విజయ తీరాలు దాటా లన్న అభిలాష వ్యక్తమైంది. వివిధ వర్గాల ప్రజలకు పలు హామీలిస్తూ పార్టీ ఎన్నికల ప్రణాళికను ముంద స్తుగా ప్లీనరీలో వెల్లడించారు. ఎన్నికల పొత్తులపై సంకేతాలిచ్చా రు. కేంద్రంలో బీజేపీ ఏలుబడిలో తిష్టవేసిన పలు వైఫల్యాలను, నిరంకుశ, దురహంకార పోడలను, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసే ఆర్ఎస్ ఎస్- హిందూత్వ శక్తుల జాతి విచ్ఛిన్నర చర్యలను కాంగ్రెస్ ఖండించింది. ఎన్నికలనాటి హామీలను విస్మరించడమే కాకుండా జీఎస్టీ, పెద్దనోట్ల వంటి విధానాలతో ప్రజలకు బీజేపీ మరింత అన్యాయం చేసిందని ఎత్తి చూపింది. అధికార మదం, అధి కార మత్తుతో బీజేపీ సర్కారు వ్యవహరిస్తోందని, అధికారం కోసం ఎందాకైనా వెళుతోందని విమ ర్శించింది. వ్యవస్థలపై దాడి చేస్తోందని, రాజ్యాంగ విలువలను కాలరాస్తోందని కాంగ్రెస్ ఆవేదన చెందింది. ఎన్‌డీఏ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి, స్కాంలపై నిప్పులు చెరిగింది. దేశంలో యువత ఉద్యోగాల కోసం అలమటిస్తున్నారని, రైతులు గిట్టుబాటు ధరల కోసం నిరీక్షిస్తున్నారని ఆందోళన చెందింది. మోడీ పాలనతో విసుగెత్తిన దేశం ఇప్పుడు ఆ పాలన నుంచి విముక్తి చెందే మార్గం కోసం ఎదురు చూస్తోందని చెప్పింది.

కానీ యావత్ కాంగ్రెస్ ప్లీనరీలో ఎక్కడా పదేండ్ల యూపీఏ పాలనలో అనుసరించిన సరళీకరణ, నయా-ఉదారవాద ఆర్థిక విధానాలపై కించిత్తు ఆత్మవిమర్శకానీ, పశ్చాత్తాపం కానీ కానరాలేదు. పైగా తాము అమలు చేసిన ఆ ప్రజా కంటక, వినాశకర విధానాలను ఇంకా 'మంచి'గా అమలు చేయాలని కోరుతోంది. మన దేశంలో సరళీకరణ విధానాలకు ఆద్యుడు మన్మోహన్‌సింగ్. పీవీ హయాంలో ఆర్థిక మంత్రిగా సరళీకరణ విధా నాలను తీసుకొచ్చారు. వాటి వలన ప్రజలకు జరి గిన దుష్పరిణామాలపై ప్రతిపక్ష హోదాలో గొంతు చించుకున్న బీజేపీ, వాజ్‌పేయి ప్రభుత్వంలో ఆ విధానాలనే అమలు చేసింది. వాజ్‌పేయి విధానా లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్ తాను అధికారం లోకి వచ్చి పదేండ్లపాటు వాటినే పరుగులు పెట్టిం చింది. కాంగ్రెస్ విధానాలను తూలనాడిన మోడీ, తాను గద్దెనెక్కగానే కాంగ్రెస్‌కంటే దూకుడుగా అవే విధానాలను పదును పెడుతున్నారు. రెండున్నర దశాబ్దాల రాజకీయాలను పరిశీలిస్తే కాంగ్రెస్, బీజేపీ రెండూ పాలకవర్గాల తరఫున ప్రజలను కాల్చుకు తినే విధానాలను అమలు పరిచాయని, వాటితో తెగతెంపులు చేసుకోడానికి అవి ఎంతమాత్రం సిద్ధపడట్లేదన్న నిజం బోధ పడుతుంది. అధికార మార్పిడి తప్ప ఈ రెండింటి వలనా ప్రజలకు ఒనగూరేదేమీ లేదన్నదన్నది స్పష్టం. ప్రజల ఆకాంక్షల కనుగుణంగా తాము పని చేయనందున ఓడిపోయామంటున్న రాహుల్ సరళీకరణ విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న నిజాన్ని ఎందుకు స్వీకరించలేకపోతున్నారు? దేశంలో మతతత్వానికి కొమ్ములు రావడానికి కాంగ్రెస్ విధానాలే కారణం. కాంగ్రెస్ అనుసరించిన సరళీకరణ విధానాలతో ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తిని ఉపయోగిం చుకుని బీజేపీ అధికారంలోకి వచ్చింది. పదేండ్ల యూపీఏ ప్రభుత్వం అనుసరించిన సరళీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారీ, అవినీతికర విధానాలు ప్రజలను కాల్చుకుతిన్నాయి. ప్రజల్లోని ఈ అసంతృప్తిని మోడీ నాయకత్వంలోని బీజేపీ బాగా ఉపయో గించుకుని అధికార పగ్గాలు చేపట్టింది. అయితే ప్రస్తుతం పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది జనం పరిస్థితి. 150 ఏండ్ల చరిత్ర కలిగిన తమ పార్టీకి దాని విధానాలే కనీసం ప్రతి పక్ష హోదా కూడా లేకుండా చేశాయన్న సత్యాన్ని కాంగ్రెస్ అంగీకరించడానికి సిద్ధపడట్లేదు. తాము అధికారంలోకొస్తే రైతులకు రుణమాఫీ, ఆహారశుద్ధి సముదాయాలు యువతకు ఉద్యోగాలంటూ గతంలో బీజేపీ చెప్పినట్టే కాంగ్రెస్ హామీలిచ్చింది. ఎన్నికల్లో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ల పునరు ద్ధరణ, లోక్‌పాల్ నియామకం, ఏక ఎన్నికలపై వ్యతిరేకత, న్యాయవ్యవస్థకు సంస్కరణలు, ఏపీకి ప్రత్యేక హోదా వంటి తీర్మానాలు మంచివే. కాగా మోడీది క్రూర పాలన అంటున్న రాహుల్, ఆ విధా నాలను మార్చుకోకుండా పైపై విమర్శలు, ఆరో పణల ఆధారంగా ఈ దేశానికి కాంగ్రెసే ప్రత్యా మ్నాయం అనడం హాస్యాస్పదం.

బుద్ధుడు సందేశాలు



మహిహాలపై నిషేధం

సుభద్రుని కొడుకైన జ్యోతిక రాజగృహ నివాసి అయిన ఒక గృహస్థుడు, చందనపు చెక్కతో చేసి రత్నాలు పొదిగిన అమూల్యమైన పాత్ర ఒకటి అతనికి లభించగా, అతడు తన ఇంటి ముందు పొడవైన స్తంబాన్ని పాతి ఆ పాత్రను స్తంభంపైన పెట్టి, అక్కడొక ఫలకంపై ఇలా వ్రాయించాడు. ఈ స్తంభం పైకి ఎక్కకుండా కర్రగాని, కొక్కెంగాని ఉపయోగించకుండా, ఏ శ్రమణుడైనా తన మహిమతో ఆ పాత్రను క్రిందికి దించగలిగితే అతనికి కోరినదేదైనా బహుమానంగా లభిస్తుంది. తర్వాత ప్రజలు బుద్ధుని వద్దకు వచ్చి తమ ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ బుద్ధుని ప్రశంసలతో ముంచెత్తుతూ ఇలా అన్నారు. తథాగతుడు మహామహిమాన్వితుడు. ఆయన శిష్యులు గొప్ప మహిమలు చూపిస్తున్నారు. కశ్యపుడనే శిష్యుడు, జ్యోతిక స్తంభంపై నిలబెట్టిన విలువైన పాత్రను చూచి, అవలీలగా తన చేతిని చాపి దాన్ని క్రిందికి తెచ్చాడు. జయప్రపదంగా దాన్ని విహారానికి తీసుకొని పోయాడు. బుద్ధుడు జరిగింది తెలుసుకొని కశ్యపుని వద్దకు వెళ్ళి. ఆ చందనపు పాత్రను పగుల గొట్టి ముక్కలు చేశాడు. ఏ రకమైన మహిమలు ప్రదర్శించవద్దని శిష్యులను హెచ్చరిం చాడు.

ఇది జరిగిన కొద్ది కాలానికి ఒక వర్ష రుతువులో భిక్షువులు అనేకులు వ్రజ భూమిలో ఉండడం జరిగింది. అప్పుడు అక్కడ కరవు వచ్చింది. ఒక భిక్షువు తోటి సోదరులతో మనం గ్రామంలో సంచరించేటప్పుడు ఒకరి నొకరు పొగడుతూ, ఈ భిక్షువు మహాయోగి. ఆయనకు దివ్య దృష్టి ఉంది. ఆ భిక్షువుకు మానవాతీత శక్తులున్నాయి. అద్భుతాలు చేయగలడు. అని గ్రామస్థులకు చెప్పాలి అన్నాడు. అది రుతువును మన మధ్య గడుపుతున్నారు. మనం నిజంగా ధన్యులమయ్యాం. అని చెప్పుకొన్నారు. భిక్షువులకు మనస్ఫూర్తిగా సమృద్ధిగా దానధర్మాలు చేశారు. భిక్షువులు కరవు బాధ లేకుండా సుఖంగా కాలం గడిపారు. బుద్ధుడికి ఈ సంగతి తెలిసింది. భిక్షువులందరిని సమావేశమపరచవలసిందిగా ఆనందుని ఆదేశించాడు. వారంతా వచ్చిన తర్వాత బుద్ధుడు ఇలా అడిగాడు. భిక్షువులారా! ఒక భిక్షువు ఎప్పు భిక్షువు కాకుండా పోతాడు? చెప్పండి. ఆ ప్రశ్నకు సారిపుత్రుడు ఇలా సమాధానం ఇచ్చాడు. దీక్ష తీసుకొన్న శిష్యుడు అపరిశుద్ధమైన పని ఏదీ చేయగూడదు. అటువంటి పని చేసినవాడు శాక్యమునికి శిష్యుడు కాజాలడు.

దిన ఫలాలు

బుధవారం -21-3-2018

మేషం : చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సామాజిక, సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం.

వృషభం: ప్రముఖులతో కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి. అనుకోని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం.

మిథునం : చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల, వాహనాల నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు. తగిన లాభాలు పొందుతారు.

కర్కాటకం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారం కావడంతో ఊరట చెందుతారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు. అనుకోని విధంగా అతిథులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

సింహం : ఆర్థికలావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడటంతో ప్రశాంతత లభిస్తుంది. పాతబాకీలు వసూలవుతాయి.ధనలాభం పొందుతారు.

కన్య: వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

తుల: కొత్తమిత్రుల పరిచయమవుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

వృశ్చికం: భాగస్వామ్య వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు సమసిపోతాయి. శ్రమ మీదైతే ఫలితం వేరొకరు పొందుతారు. వివాదాలకు దూరంగా ఉండాలి.

ధనుస్సు: ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుంది. పాతమిత్రులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం ఉత్తమం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

మకరం: దీర్ఘకాలిక రుణాల నుంచి విముక్తి లభించడంతో ప్రశాంతంగా ఉంటారు. ఊహించని ఆహ్వానాలు, శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు కొనసాగిస్తారు.

కుంభం : బంధువులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. వివాదాలకు, భావోద్వేగాలకు దూరంగా ఉండటం ఉత్తమం. గృహనిర్మాణ ఆలోచనలు కొనసాగిస్తారు.

మీనం: ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.


కొవ్వును కరిగించే టొమాటో



ఒకప్పటితో పోలిస్తే యోగాలూ, వ్యాయా మాలు... చేసే వారి సంఖ్య ఇప్పుడు ఎక్కువే. అలాంటి వారికి టొమాటో అమృతఫలం అంటున్నారు నిపుణులు.

- దీన్ని నిత్యం తీసుకోవడం వల్ల క్యాన్సర్ సమస్యను దూరంగా ఉంచొచ్చు. ఇంకా దీనిలో కెలొరీలు తక్కువ. చిన్న టొమాటోలో కేవలం పదహారు కెలొరీలు మాత్రమే ఉంటాయి.
- టొమాటోలో పీచు కూడా అధికమే. బరువు తగ్గాలనుకునేవారు దీన్ని రోజూ ఒకటి నుంచి రెండు తీసుకోవచ్చు.
- టొమాటోల్లో సహజ చక్కెర్లు లభిస్తాయి. అలానే గ్లైసమిక్ ఇండెక్స్ కూడా చాలా స్వల్పం. మధుమేహం ఉన్నవారు తీసుకున్నా ఇబ్బంది ఉండదు. రక్తంలో చక్కెర స్థాయిల్లో అసమతుల్యత ఏర్పడవు. కొవ్వు నిల్వలు లేకుండా చూస్తుంది.
- దీనిలో నీటి శాతం ఎక్కువ. ఒకటి తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. శరీరానికి తేమ కూడా అందిస్తుంది. చర్మానికి కూడా మంచిది. డైటింగ్ చేసేవారు ఆహారంలో భాగం చేసుకోవచ్చు.

ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు!



ఏవైనా దూరప్రయాణాలు చేస్తున్నప్పుడూ, అనుకోకుండా ఏదైనా అవసరం వచ్చిన ప్పుడు అవాంఛిత రోమాలు తొలగించుకోవడం కాస్త ఇబ్బందే. దానికంటూ ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి. కానీ ఈ 'పోర్టబుల్, ట్రావెల్ రేజర్' మన దగ్గరుంటే ఆ పని సులువైపోతుంది. దీంట్లో ఉండే మూడు అరల్లో నీళ్లను స్ప్రే చేసే సీసా, అవాంఛిత రోమాలను మృదువుగా చేసే సబ్బు, రెండు రేజర్లు ఉంటాయి. సబ్బూ, బ్లేడును అవసరమైనప్పుడల్లా మార్చుకోవచ్చు కూడా. దీన్ని బ్యాగూ, పర్సులో పెట్టుకుని తీసుకువెళ్లడం కూడా సులువే.


చరిత్రలో మార్చి 21



అంతర్జాతీయ ఎర్త్ డే (భూగోళ దినోత్సవము)
ప్రపంచ జాతి వివక్ష నిర్మూలనా దినం
ప్రపంచ అటవీ దినోత్సవం
భూమిపై పగలు రాత్రి సమయాలు సరిసమానంగా ఉండే రోజు.
1916: ప్రముఖ సెహనాయి విద్వాంసుడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జననం (మరణం:2006).
1923: సహజ యోగ సంస్థ ప్రారంభకురాలైన భారత మహిళ నిర్మల శ్రీవాత్సవ జననం (మరణం:2011).
1978: ప్రముఖ భారత సినీనటి రాణీ ముఖర్జీ జననం.
1990 : దక్షిణాఫ్రికా పాలనలో 75 సంవత్సరములు గల నమీబియాకు స్వాతంత్ర్యం.
1768: ఫ్రాన్స్‌కు చెందిన గణిత, భౌతిక శాస్త్రవేత్త జోసెఫ్ ఫోరియర్ జననం (మ.1830). జీన్ బాప్టిస్తే జోసెఫ్ ఫోరియర్ (మార్చి 21, 1768 – మే 16 1830), ఫ్రాంస్కు చెందిన ఒక భౌతిక మరియు గణిత శాస్త్రవేత్త. ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మ్ మరియు ఫోరియర్ సీరీస్,ను కనుగొన్న శాస్త్రవేత్తగా లోకానికి సుపరిచితుడు. వాతావరణంలో వాయువుల వల్ల భూమి ఉపరితల ఉష్ణోగ్రత పెరగొచ్చున్న విషయాన్ని కనుక్కున్న ఘనత 1824లో ఫోరియర్‌కి దక్కిందని చెప్పుకుంటారు. ఈ ప్రక్రియకే తదనంతరం హరిత గృహ ప్రక్రియగా పేరొచ్చింది. 1824లో ఈ ప్రక్రియని వివరంగా వర్ణించాడు. తరువాత 1827లో అలాంటి మరో పత్రంలోనే గ్రహాల చుట్టూ ఉన్న వాతావరణం వల్ల వాటి ఉపరితలంలోని వాతా వరణం వేడెక్కా చ్చని పేర్కొన్నాడు. ఆ విధంగా గ్రహాల యొక్క శక్తి సమతూనిక అన్న భావనకి, గ్రహాల ఉష్ణోగ్రతని పెంచే మూలాలు అనేకం ఉంటాయన్న భావనకి ప్రాణం పోశాడు. పరారుణ వికిరణాల వల్ల కూడా గ్రహాలు శక్తిని (దానికి చీకటి వేడిమి అని పేరు కూడా పెట్టాడు) పోగొట్టుకుంటాయని కూడా అన్నాడు. ఉష్ణోగత పెరుగుతున్న కొద్దీ ఆ శక్తిని కోల్పోయే వేగం కూడా ఎక్కువవతుంది. ఆ విధంగా ఒక దశలో ఉష్ణనష్టానికి, ఉష్ణలబ్ధికి మధ్య సమతూనిక ఏర్పడుతుం ది. పన్నెండేళ్ల తరువాత విలియం హెర్షెల్ కూడా పరారుణ కాంతిని కనుక్కున్నాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

దర్పణభవనములో డోలోత్సవము



వ ర వం యె గా గి వా జ్మనసా పరిచ్ఛేద్యస్వ రూపస్వభా వుడైనను ఆశ్రితులకు కామితార్థప్రచారము చేయ తలంచి తిరుమలయందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారికి ప్రతిదినము సాయంకాలమునందు దర్పణభవనములో (అద్దముల మహల్‌లో) డోలోత్సవము (ఊంజలి సేవ) ప్రార్థనాపరుల ప్రార్థనలను కూడా తీర్చుచజరుగును. ప్రతిదినము శ్రీస్వామివారికి మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిమ్మట శ్రీ మలయప్పస్వామివారు శ్రీ భూదేవులతో రంగమండపమునకు వేంచేయుదురు. అచ్చట ప్రార్థనాపరుల ప్రార్థనానుగు ణముగా కల్యాణోత్సవములు, వాహనోత్సవములు పూర్తి యగును. పిదప శ్రీస్వామివారు దేవులతో డోలావిహార మునకై బంగారు తిరుచ్చిలో వేంచేసి మంగళవాద్యములతో ఛత్రచామరాది మహారాజ మర్యాదలతో విద్యుద్దీపసహస్ర విభూషితమై అతిమనోహరమగు దర్పణ భవనమునందు ప్రవేశించెదరు. అచ్చట అతి రమణీయ విచిత్రశిల్పకల్పానా విశేషవిభూషితములగు శిలామయత్రిపీఠములచే ప్రకావించు దర్పణసంకలిత చతుస్తంభ డోలామండపమునందుగల బంగారుడోలయందు వేంచేయుదురు. అంతట అర్చకులు శ్రీస్వామివారి సన్నిదానమునందు డోలోత్సవ ప్రార్థనాపరులగు గృహస్థులకు దత్తమును యథావిథిగా చేయించెదరు. వెంటనే లీలావిలాసరసికుడగు శ్రీస్వామివారికి వారి ప్రేమ సర్వస్వభూతులగు శ్రీభూదేవులకు విహారోచితములగు ఉపచారములను సమర్పించి మధుపదార్థములను నివేదన మును కావించి ముఖవాసమును (తాంబూలమును) సమర్పించెదరు.

పిమ్మట వేదనాదములు, సామగానములు, దివ్యప్రబంధగానములు శ్రవణాతిథ్యము నొందుచుండ శ్రీస్వామివారు పట్టమహిషులతో డోలావిహారము చేయుచుందురు.

అట్టి సమయమున ఆ భవనములో నాలుగు దిక్కులయందును మధ్యగల నాలుగు స్తంభములయందును అంతట అమర్చబడియున్న అద్దముల సమూహములలో అతి రమణీయములైన సరిగంచు పట్టు వస్త్రములచేతను, విచిత్రములైన రత్నాభరణములచేతను, మనోహర సంనివేశముగల పుష్పమాలాదులచేతను అలంకరింపబడియున్న శ్రీస్వామివారు అట్లుగా నలంకరింపబడియున్న శ్రీభూదేవులతో డోలావిహారము చేయుచూ ప్రతిబింబించెదరు. అత్తరి ఆ పట్టమహిషులగు శ్రీభూదేవులయొక్కయు ఆ శ్రీనివాసమహాప్రభువుయొక్కయు దివ్య స్వరూప ప్రతిబింబసహస్రపరంపరలను, విద్యుద్దీపసహస్ర ప్రతిబింబ పరంపరలను, భక్త జన ప్రతిబింబసహస్ర పరంపరలను, స్వాత్మప్రతిబింబ స్రపరంపరలను కన్నులారాగాంచి దిమ్మిఖములు కానకమున్న దర్పణభవన డోలావిహారమహోత్సవ సందర్శనసేవా పరాయణులగు భక్తజనులయొక్క మానసములనొకే పర్యాయముగా శ్రీస్వామివారు చూరగొనుచుందురు. భక్తజనులు మైమరచియుందురు.

ఈ వైభవమును చూచుచున్న ఇతిహాసవేత్తలు పూర్వము శ్రీ మన్నారాయణుడు త్రేతాయుగమునందు శ్రీరామస్వామివారుగానై సీతామహాదేవితో కల్యాణసమయమునందు రత్నభవనముననో, దర్పణ భవనముననో తమ దివ్యాద్భుతస్వరూప ప్రతిబింబసహస్ర పరంపరలను చూపినారని మహర్షులనుచున్నారు. ఈనాడు శ్రీవేంకటేశ్వరస్వామి వారు గానై పట్టమహిషులతో డోలావిహార సమయమున దర్పణభవనమునందు తమ దివ్యాద్భుత స్వరూపప్రతిబింబ సహస్ర పరంపరలను చూపుచున్నారు. చూచుచున్నాము. ధన్యతను కలుగచేయుచున్నారు. ధన్యులమగుచున్నాము అనుచూ అతిముగ్ధులై ఆనందసముద్రములో మునిగిపోవుచున్నారు.

అట్టి సమయమున లక్ష్మీవినోదము జరుగును. ఈ వినోదముతో దివ్యప్రబంధగానముతో చతుర్వేదపఠనధ్వానములతో శ్రీస్వామివారి డోలావిహారము పూర్తియగును. వెంటనే అర్చకులు శ్రీస్వామివారికి శ్రీభూదేవులకు శ్రమాపనోద నకరములగు ఉపచారముల నర్పించి నివేదించి ముఖవాసమును సమర్పించెందరు. కర్పూరహారతి జరుగును. ప్రార్థనా పరులగు గృహస్థులకు మామూలుమేరకు శఠారి, చందనము, తాంబూలము, ప్రసాదము వస్త్రబహుమానము జరుగును.

ఇంతియేకాక దర్పణభవన డోలావిహారమహోత్సవ భాసుర మూర్తులగు శ్రీ మలయప్పస్వామివారు ఉత్సవకర్తయగు యజమానుని గూర్చి ఒక శ్లోకమును చెప్పిరి. శాస్త్రమునను సరించి నీవు శరణ్యదంపతులమగు మాయొక్క సువర్ణప్రతిమను గూర్చి శ్రమను పొందవలదు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 21-3-2018

విజయబాబుకు పురస్కారం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణానికి చెందిన ఈలపాట పోటీలో ప్రఖ్యాతి గాంచిన పులపాండం విజయబాబుకు ఉగాది పురస్కారం లభించింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి దేముని గుమ్మం వెంకటేశ్వరస్వామి దేవస్థానం పూజారిగా పనిచేస్తున్న విజయబాబుని ఉగాది పురస్కారాన్ని సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈలతో పాటపడి, ఈలా వాయించడంలో విజయబాబుకి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు అందుకున్నారు.

రైతులకు విరుద్ధంగా విద్యుత్ లైన్ల ఏర్పాటు

అడ్డుకున్న ఆవకందం రైతులు



ఆందోళన చేస్తున్న రైతులు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: పట్టణం మీదుగా వెళ్లే హెచ్‌డీ లైన్ పనులు రైతులకు విరుద్ధంగా ఏర్పాటుకు చేసుకుపోతున్నారని పలువురు రైతులు ఆందోళన చేశారు. అనకాపల్లి ఆవకందంలో హెచ్‌డీ లైను 400 కేవీ సుమారు 300 కోట్ల రూపాయలతో కలపాక నుంచి విజయనగరంపద్దగల మరిడాం వరకు వేస్తున్నారు. పీఎంజీ లిమిటెడ్‌వారు రైతులకు విరుద్ధంగా టవర్ లైన్ల పూర్తి వేస్తున్నారని హెచ్‌డీ లైన్లకు మధ్యలోగల టొమాటా మరియు అపరాలువంటి పంటలను లెక్క చేయకుండా పంటల మధ్యలో నుంచి రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణం పనులకోసం రాత్రి వేళల్లో పంటలను ధ్వంసం చేసుకుంటూ వేస్తున్నారు ఎంతవరకు సబబు అని రైతులు నిలదీశారు. అలాగే ఇప్పటి వరకు కొన్ని టవర్లకు మాత్రమే రైతుల అకౌంట్లలో టవర్‌కు లక్షా60వేల చొప్పున పరిహారం చెల్లించారని మిగిలిన వారికి టవర్లు వేసినపోట ఎటువంటి పరిహారం ఇవ్వలేదు సరికదా పూర్తిస్థాయిలో టవర్‌లైను వెళ్లిన రైతులకు పరిహారం కింద త్వరలోనే జమ చేస్తామని చెప్పారు. అయితే ఇంత వరకు జమకాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అలాగే ఇటువంటి ప్రాజెక్టులను చేసుకువెళ్లేటప్పుడు రైతులకు నష్టం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా వీరు మాత్రం అడ్డదిడ్డంగా పనులు చేస్తున్నారన్నారు. కనీసం రైతులకు ఇబ్బందికరమైన స్థల సేకరణచేసి సమిష్టిగా ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై సంబంధిత ఎస్‌ఈ రాజేంద్ర ప్రసాద్‌ని సెల్ ఫోన్‌లో వివరాలు కోరగా తొందరలోనే అందరికీ పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పరిహారం అందించకపోతే ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మళ్ల నూకసూరిఅప్పారావు, కర్రి గణేష్, మళ్ల శ్రీను, వేగి వెంకటఅప్పారావు, పి.సాధన, మానస, సత్యవతి, దేముడు, సందరపు భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి పండగ



ఘటం మోస్తున్న ఎమ్మెల్యే బూడి

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మోదమాంబ కాలనీ ప్రజలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మోదకొండమ్మ అమ్మవారి పండగ మంగళవారం జరిగింది. తెల్లవారు జాము నుంచి కాలనీలోని భక్తులు అమ్మవారి ఘటాలకు పూజలు నిర్వహించి డప్పులు, బ్యాండ్ మేళాలు, మందు గుండు సామగ్రితో ఊరేగింపుగా మాడుగుల అన్ని వీధులలో సుమారు ఐదువందల ఘటాలు శిరస్సున ధరించి జై మోదకొండమ్మ అంటూ నినాదాలు చేసుకుంటూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ అమ్మవారి ఘటాల ఊరేగింపులో మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు, మోదకొండమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల ఉపాధ్యక్షుడు పెదమళ్ల వెంకటరావు, డీగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీనాధ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు అమ్మవారి ఘటాలను శిరస్సున ధరించి పండగ ప్రారంభించారు. సుమారు ఈ అమ్మవారి పండగలో వెయ్యి మంది వరకు భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అమ్మవారి ఆలయంలో శ్రీమోదమాంబ కాలనీ భక్తులకు ప్రత్యేక దర్శనం కమిటీ ఏర్పాటు చేసింది. ఆలయ ప్రధాన పూజారి పుల్లేటికుర్తి శ్రీనివాసశర్మ ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మధ్యాహ్నం 12గంటల నుంచి మోదమాంబ కాలనీ ప్రజలు సామూహిక భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి, ఉప సర్పంచ్ వేమవరపు వెంకటరమణ, పెదబాబు, పొలిమేర చిన్నారావు, బసవ పరమేశ్, టి.సూర్యనారాయణ వర్మ, సూతిగట్ల నాగ శంకర్, రాజీ శ్రీను, రెడ్డిల కాశీబాబు, పుల్ల నానాజీ, సయ్యపురెడ్డి సత్తిబాబు, సీహెచ్ కళ్యాణ చక్రవర్తి, శ్రీనాధు రవి పాల్గొన్నారు.

జగన్ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు భూమన కరుణాకరరెడ్డి



ప్రసంగిస్తున్న భూమన కరుణాకరరెడ్డి

చోడవరం, న్యూస్‌లీడర్: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు భూమన కరుణాకరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వేంకటేశ్వర కళ్యాణ మండపంలో నవరత్నాలు, బూత్ లెవెల్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాజన్నరాజ్యం రావాలన్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, అప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబునాయుడు సోనియా గాంధీతో ఉన్న వైరాన్ని ప్రక్కనపెట్టి జగన్మోహన్‌రెడ్డిపై సీబీఐచే అక్రమంగా కేసులు బనాయించారన్నారు. సోనియా మాటకు తలొగ్గితే ఏనిమిదేళ్ల క్రితమే ముఖ్యమంత్రి అయ్యేవారని, తప్పుడు హామీలిచ్చి నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎనిమిదేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతున్నారన్నారు. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినప్పటికీ చిరంజీవిలాగా భయపడకుండా ఎదురు నిలిచి పోరాడుతున్నారన్నారు. రైతు రుణమాఫీపై తప్పుడు వాగ్దానాలు చేయకపోవడం వలనే గత ఎన్నికలలో ఓటమి చవిచూశామన్నారు. చంద్రబాబునాయుడు అవినీతి, అధికారం కోసం ఎంతటి దిగజారుడుతనానికైనా సిద్ధపడతారన్నారు. పేదప్రజలు వంటి చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాటకాలు ఆడుతున్నారని, ఆయనకు చిత్తశుద్ధిలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడివాడ అమర్‌నాథ్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు, విజయనగరం పార్టీ ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావు, అనకాపల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ నాయకులు ఏడువాక సత్యారావు, ఎం.శ్రీకాంత్, పల్లా నర్సింగరావు, పుల్లేటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల

సమస్యల పరిష్కారానికి చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఏపీఈపీడీసీఎల్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ఏటువంటి సమస్యలున్నా 1912 నెంబర్‌లో సంప్రదించవచ్చని కన్స్యూమర్స్ గ్రీవెన్స్ ఛైర్‌పర్సన్, రిటైర్డు జడ్జి డి.ధర్మారావు అన్నారు. మంగళవారం ఉదయం అనకాపల్లి డీఈ కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 జిల్లాల పరిధిలో 658 ఫిర్యాదులు ఇప్పటి వరకు తమకు అందాయన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన, వినియోగదారుల సమస్యలను పరిష్కరించకపోయిన ఫోరం తరఫున నష్టపరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. ఇప్పటికీ 18 కేసుల్లో ఒక్కొక్కరికి 76వేల చొప్పున అందజేయడం జరిగిందన్నారు. ఆర్ఈసీఎస్ పరిధిలో వేపం చెరువుకు యూనిట్‌కు 3.86పైసలు వసూలు చేయాల్సి ఉండగా సంస్థ ఆ వినియోగదారుని నుంచి 6.86పైసలు వసూలు చేస్తున్నారనే విషయాన్ని తమ దృష్టికి తీసుకురాగా ఆర్ఈసీఎస్ సంస్థ నుంచి 36లక్షల రూపాయలు కావాలని తమకు ఫిర్యాదు చేయగా సంస్థతో మాట్లాడి 20లక్షల రూపాయలు వినియోగదారునికి ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. పాడైన విద్యుత్ స్తంభాలను మార్చేందుకు ఎవరూ ఫిర్యాదు చేయకపోయిన సంబంధితశాఖ అధికారుల బాధ్యత ఉందని అలా చేయనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లో విద్యుత్ స్తంభాలు, వైర్లు వేసేటప్పుడు నష్ట పరిహారం చెల్లించాల్సి అవసరం ఉందని అలా చెల్లించనిపక్షంలో తమను ఆశ్రయించవచ్చన్నారు. 5 జిల్లాల పరిధిలో 57లక్షల వినియోగదారులు ఉన్నారని వారికి ఎటువంటి సమస్య వచ్చిన 1912 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని 24 గంటలు ఈ నెంబర్ పనిచేస్తుందని 130 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదులను పోస్టుద్వారా తమ కార్యాలయంకు పంపించవచ్చన్నారు. లో వోల్టేజి, హై వోల్టేజి మీటర్ల మార్పిడి తదితర ఫిర్యాదులను సిబ్బంది తక్షణమే పరిష్కరించనిపక్షంలో తమకు ఫిర్యాదు చేయవచ్చని ధర్మారావు కోరారు. ఈ సమావేశంలో మెంబర్ ఫైనాన్స్ కె.బాలాజీ, ఏపీ రమణారావు, డీఈ మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

45 ఏళ్ల తరువాత మలేషియా నుంచి స్వగ్రామానికి



స్వగ్రామానికి విచ్చేసిన మలేషియావాసులు

మునగపాక, న్యూస్‌లీడర్: సుమారు 45 సంవత్సరాల క్రితం ఇక్కడ నుంచి మలేషియా వెళ్లిన కోరిబిల్లివారి కుటుంబ సభ్యులు తిరిగి స్వదేశానికి, స్వగ్రామానికి విచ్చేశారు. కోరిబిల్లి అప్పలనాయుడు, నాగమ్మ దంపతులది స్వగ్రామం మునగపాక మండలం నాగులాపల్లి గ్రామం. అయితే వీరు ఉద్యోగ, వ్యాపార నిమిత్తం 45 ఏళ్ల క్రిందట కుటుంబంతో కలిసి మలేషియాకు వలస వెళ్లిపోయారు. వీరికి నాగులాపల్లి భూములు, తిమ్మరాజుపేటలో బంధువులు ఉన్నారు. ఈ మేరకు కోరిబిల్లి కుటుంబానికి చెందిన సుమారు 12 మంది కుటుంబ సభ్యులు అనకాపల్లి విచ్చేశారు. దీంతో తిమ్మరాజుపేటలోగల బంధువులను కలుసుకొని మంగళవారం వారి కులదైవం అయిన శ్రీ పరదేశి మాంబ అమ్మవారి పండగను కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి నిర్వహించుకున్నారు. చాలా ఏళ్ల తరువాత తమ స్వదేశానికి, స్వగ్రామానికి విచ్చేయడం, ఇక్కడున్న బంధువులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అప్పలనాయుడు కుమారుడు భక్తిమాల, సాయిలక్ష్మిలు సంతోషం వ్యక్తం చేశారు. వీరంతా తిరిగి మలేషియా వెళ్లనున్నారు.

గొబ్బూరులో దొంగలు బీభత్సం



పరిశీలిస్తున్న క్లూస్ టీం

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని గొబ్బూరు గ్రామంలో మళ్ల సూర్యారావు ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ చోరీలో 28తులాల బంగారం, వంద తులాల వెండి, 50వేల నగదును దొంగలు అపహరించారు. వివరాల్లోకి వెళ్తే మళ్ల సూర్యారావు సతీమణి అరోగ్యం బాగోక విశాఖపట్నం ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం తీసుకెళ్లారు. ఇంటి వద్ద ఎవరూలేని సమయం చూసి తలుపులు గడియలు విరగ్గొట్టి ఇంట్లో ప్రవేశించి రెండు బీరువాలు పగులగొట్టి వాటిలో డబ్బు, నగలు, నగదు దోచుకున్నారు. సూర్యారావు తండ్రి ఎదురుగా ఉన్న పాకింట్లో పడుకుంటారని, ఆయన వచ్చి చూసేసరికి తలుపు పగులగొట్టి ఉందని విశాఖపట్నంలో ఆసుపత్రిలో ఉన్న సూర్యారావుకి తెలియపరిచారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ కేవీ రమణ, సీఐ రామచంద్రరావు, పోలీసు సిబ్బంది చేరుకొని పరిశీలించారు. సంఘటనా స్థలానికి వేలిముద్ర నిపుణులు వచ్చి పరిశీలించారు. సంఘటనకు కారణమైన దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

ఏరియా ఆసుపత్రిలో పిల్లల వైద్యుని నియామకం



నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులను నియమించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారదా తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన వార్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ మల్లికార్జున్ పిల్లలను చూడటంతో పాటు ప్రత్యేకంగా వారి కోసం వార్డును కేటాయించినట్లు తెలిపారు. 20 బెడ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు మల్లికార్జున్ ఉన్నారు.

అనుమానస్పదస్థితిలో గ్రూప్‌హౌస్ వాచ్‌మెన్ మృతి



ఎస్‌పికె, న్యూస్‌లీడర్: అనుమాన స్పంద స్థితిలో గ్రూప్ హౌస్ వాచ్‌మెన్ మృతి చెందిన ఘటన స్థానిక 39 వ వార్డు పరిధి కేసీటీ నగర్ బస్టాప్ వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలప్రకారం.. కాకినాడ తిమ్మాపురం ప్రాంతానికి చెందిన వానపల్లి శ్రీను(40) మాధవధార ప్రాంతం కేసీటీ నగర్ బస్టాప్ వద్ద నిర్మాణంలో ఉన్న ఒక గ్రూప్ హౌస్ వాచ్‌మెన్‌గా ఈ ఏడాది విధుల్లో చేరాడు. అయితే గ్రూప్ హౌస్‌కు సంబంధించి కోర్టులో కేసు వున్నందున నిర్మాణదారులు వానపల్లి శ్రీనుకు ఇక్కడ పనిలేదని ప్రస్తుతం కోర్టులో కేసు ఉన్నందున నిర్మాణ పనులు జరగవని పనిమానివేయాలని సూచించారు. నెలరోజుల్లో వెళ్ళి పోతానని చెప్పిన శ్రీను ఆదివారం రాత్రి గ్రూప్ హౌస్ బిల్డింగ్ మీద విగతజీవిగా పడివున్నాడు. అతడి సమీపంలో వైర్ పడి ఉండటంతో కంచరపాలెం పోలీసులు అనుమానస్పంద స్థితి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనాస్థలానికి చేరుకున్న పశ్చిమ జోన్ ఏసీపీ లంక అర్జున్ పరిస్థితిని సమీక్షించారు.

ఎన్టీఆర్ సంక్షేమ సేవా సంఘం సేవలు అభినందనీయం: గోగినేని



ఎస్‌పికె, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 31 వార్డు పరిధి రైల్వే న్యూకాలనీ ఎన్టీఆర్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు మాజీ కార్పొరేటర్ గోగినేని సాంబశివరావు హాజరై ఆయన చేతుల మీదుగా పలువురు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఈ ఉగాది పురస్కారాలు అందించారు. ఇందులో భాగంగా పలు పాఠశాలలు పలు రంగాల్లో కు చెందిన శారద గాయత్రి, నందిని సాహు ఎల్లాభాయ్ సంగం నాగమణి, త్రివేణి ఎం సరస్వతిలకు ఈ ఉగాది పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎన్టీఆర్ సంక్షేమ సేవా సంఘం వారుఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దువ్వి కాశీ ప్రసాద్ ,కన్నం వెంకటరమణారావు గుజ్జు అప్పారావు రెడ్డి, ముక్క రామకృష్ణ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీనివాసాచార్యులపై చర్యలు తీసుకోవాలి

మాలమహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు



సింహాచలం, న్యూస్‌లీడర్: సింహాచలం దేవస్థానంలో జరిగిన గొడవపర్తి శ్రీనివాసాచార్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలిపిల్లి రామారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. హిందువుల పుణ్యక్షేత్రమైన సింహాచలం లాంటి క్షేత్రంలో దేవుడు కంటే పూజారికే భక్తులు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి దేవుడుగా భావిస్తున్న తరుణంలో అలాంటి పూజారులు తప్పు చేస్తే భక్తులకు దేవాలయాలమీద నమ్మకం కోల్పోతారన్నారు. ఓ మహిళ ఆలయంలో అర్ధరాత్రి ప్రవేశించడాన్ని భక్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఆమె ఎందుకు ప్రవేశించాల్సి వచ్చిందన్నారు. దీనిపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎటువంటి చర్య తీసుకున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి భక్తులకు మంచి సమాధానం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలు ఎప్పుడూ జరగకుండా ఈవో కఠినమైన చర్యలు గొడవపర్తి శ్రీనివాసాచార్యులపై తీసుకోవాలని రామారావు డిమాండ్ చేశారు.

నూకాంబికను దర్శించుకున్న మాజీ మంత్రి దాడి



మాజీ మంత్రి దాడిని సత్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ప్రసిద్ధి చెందిన కాకాశివీధి శ్రీ నూకాంబిక అమ్మవారిని కొత్త అమావాస్య జాతరలో భాగంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మంగళవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాకాని ఉమామహేశ్వరరావు(బాబు) ఆలయానికి విచ్చేసిన దాడిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొనపర్తి బాబు, కాకాని సతీష్, గొంప నాని, కోరుకొండ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

గాజువాక : న్యూస్‌లీడర్: ప్రయాణం కన్నా ప్రాణం మిన్న అనే నినాదంతో మంగళవారం పాత గాజువాక నుండి కొత్త గాజువాక, శ్రీనగర్, తదితర ప్రాంతాల్లో గాజువాక ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ కంగారు ప్రయాణం అత్యంత ప్రమాదమని వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రతపై వాహనదారులు, పాదచారులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ పై కఠినంగా ఉంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు చట్టానికి చుట్టం కాదన్నారు. అటువంటి వారందరినీ కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించేందుకు ప్రతి కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, స్టీల్ ప్లాంట్, మల్కాపురంకు చెందిన ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఉక్కులో కార్మిక భద్రత అత్యంత ప్రధానం



ప్రతిజ్ఞ చేస్తున్న ఉక్కు ప్రతినిధులు

గాజువాక : న్యూస్‌లీడర్: విశాఖ ఉక్కు కర్మాగారంలో కార్మిక భద్రతను కాపాడేందుకు ఉక్కు యాజమాన్యం ప్రత్యేక దృష్టితో ముందుకు పోతుందని డైరెక్టర్ ఆపరేషన్ పికె రథ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈఎండీ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉక్కు అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్మిక భద్రతలపై ఉక్కు యాజమాన్యం ప్రవేశ పెట్టిన ప్రతిజ్ఞను కార్మిక సంఘాల నేతలతో చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కార్మికుల భద్రతలు ప్రధాన కర్తవ్యంగా కర్మాగారాలు ప్రధాన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విశాఖ ఉక్కు కార్మికులకు భద్రతలపై అవగాహన కల్పించేందుకు కార్మిక సంఘాలు ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీ సర్వీస్ నాగరాజన్, విభాగాధిపతి ఎస్‌పికె రాజు, రామారావు, గంధం వెంకటరావు, బొమ్మిన అశోక్, ఎల్‌వి రమణ, పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణ అవగాహన ర్యాలీ



ఎస్‌పికె, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పలు ప్రాంతాల్లో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ నివారణ సంస్థ విశాఖపట్నం జిల్లా వారి సౌజన్యంతో వరల్డ్ విజన్ ఇండియా-హెల్త్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ డాక్టర్ వసుంధర మాట్లాడుతూ వ్యాధి లక్షణాలను వివరించారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో క్షయ వ్యాధి లక్షణాలు బరువు తగ్గడం పెరగడం, నిరంతరంగా దగ్గు రావటం, రాత్రి వేళల్లో జ్వరం రావటం, నొప్పిలేని వాపు, ఆయాసం, ఆకలి లేకపోవడం, కీళ్ళ నొప్పులు పొట్ట ఉబ్బరం, వాపు, తరచు వాంతులు వాంతులు రావడం, తరచు తలనొప్పి మూర్ఛ, అదే విధంగా పెద్ద వాళ్లలో వ్యాధి లక్షణాలు నిరంతరం దగ్గు, కళ్లెలో "తెమడ" రక్తం పడటం, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, సాయంత్రి వేళల్లో జ్వరం, రాత్రి సమయంలో చెమటలు పట్టడం వ్యాధి లక్షణాలన్నార . ఇంటువంటి లక్షణాలు ఉన్న వారు తక్షణ సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించుకొని తగిన చికిత్స పొందాలని ఈసందర్భంగా ఆమె సూచించారు. అంతకు ముందు కార్యక్రమాన్ని వరల్డ్ విజన్ ఇండియా -హెల్త్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేశ్వ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ కోఆర్డినేటర్‌లు టి.మురళీ, బి.ప్రదీప్ కుమార్, ఎం.ఒ.టి.సి డాక్టర్ సురేష్ బాబు, జీవీఎంసీ మిషన్ కోఆర్డినేటర్ రమేష్, ఎస్.టి.ఎస్ రామకృష్ణ, ఎస్ .టి.ఎల్.ఎస్ శరత్, గోపినాథ్ టి.బి.హెచ్.వి మణి ఎ .శ్రీదేవి వార్డు శేఖరి ఇన్‌స్పెక్టర్ రమణ, బీజేపి వార్డు నాయకుడు కాళ్ళ అదిబాబు స్థానిక మహిళలు వివిధ పాఠశాలల ల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

22న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న గోపాలకృష్ణ

పరవాడ, న్యూస్‌లీడర్: మండలంలో గల గొర్లివానిపాలెం బంగారుమాంబ అమ్మవారి పండగ సందర్భంగా మండల టీడీపీ యువత అధ్యక్షుడు గొర్లి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం 'లీడర్' ప్రతినిధితో మాట్లాడారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.15వేలు, రూ.10వేలు, ఐదువేలు నగదుతో పాటు జ్ఞాపికలను అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8328428320, 9989154805 నంబర్లను సంప్రదించాలని గోపాలకృష్ణ కోరారు.

దుర్వాసనతో వీరానారాయణం



బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తున్న రోడ్డు

మాడుగుల, న్యూస్‌లీడర్: గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ మలమూత్ర విసర్జన అరికట్టాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి మరుగుదొడ్లు నిర్మించడానికి ఏర్పాటు చేసింది. కాని వీరనారాయణం గ్రామంలో బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, వాహనదారులు తీవ్రమైన దుర్గంధం రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు గ్రామాలలో పర్యటించి బహిరంగ మలమూత్ర విసర్జన చేయవద్దని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని లేని యెడల రేషన్ కార్డులు నిలుపుదల చేస్తామని చెబుతున్నా గ్రామంలో మార్పు రావడంలేదు. ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయిలో వీరనారాయణం గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి బహిరంగ మలమూత్ర విసర్జనలు అరికట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈవీఎం యంత్రాల పరిశీలన



ఎస్‌పికె, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఆర్‌ఐఎన్‌ఎల్ కూడలి వద్ద ఉన్న ఎఫ్‌సిఐ గొడౌన్స్ వద్ద భద్ర పరచిన ఈవీఎం యంత్రాలను వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో ఎన్నికల ప్రత్యేక అధికారి బాపాతోరాలకేష్వరం, ఎండోమెంట్ డిప్యూటీ కలెక్టర్ శైలజ, అర్బన్ తహశీల్దార్ నాగభూషణరావు పరిశీలించారు. ఈమేరకు అసెంబ్లీ సెగ్మెంట్ 142 విశాఖపట్నం వార్డ్ డివిజన్‌లో ఈవీఎంలు పరిశీలించి భద్ర పరిచారు. కార్యక్రమంలో ఆర్.ఐ గణేష్, వైసిపి 40వ వార్డు నాయకులు గుజ్జ వెంకటరెడ్డి, షేక్.బాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొడాదాని సుధాకర్, బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

కనకమహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా అష్టదళ పద్మారాధన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక బురుజుపేటలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ(108స్వర్ణ పుష్పాలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైర్యన్ దుబ్బా భాస్కరరావు, సహకార్యనిర్వాహణాధికారి పి.రామారావు పాల్గొన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు ముందుగా రూ.1,116లు చెల్లించాల్సి వుంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.జె.మాధవి తెలిపారు.

విశాఖపట్నం బుధవారం 21-3-2018

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 3వ వార్డులో ఎస్సీ, ఎస్టీ గ్రాంట్స్ రూ.80లక్షలతో సింహగిరి కాలనీలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి సన్యాసి రావు, నల్లూరి భాస్కర రావు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు తదితరులు పాల్గొన్నారు

ప్రజల కష్టాలు తెలుసుకోవడానికే ప్రజా సంకల్పయాత్ర

ఎమ్మెల్సీ కోలగట్ల



మానవ హారం నిర్వహిస్తున్న కోలగట్ల, తదితరులు

విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ప్రజా సంకల్ప మానవహారం నిర్వహణలో భాగంగా సోమవారం విజయనగరంలో మల్లిది విష్ణు, పార్టీ అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున నిలబడి, ప్రజా సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పోరాటం చేస్తుం దని అన్నారు. వైఎస్ఆర్ చూపిన బాట లో నడుస్తూ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. రాజన్న రాజ్యం రావాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా రాష్ట్ర ప్రజల కష్టాలను స్వయంగా తెలుసు కునేందుకు ప్రజా సంకల్ప యాత్ర పేరుతో గత నాలుగు నెలలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంకల్పయాత్రను విజయవంతంగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరానికి విరాళం



సురేష్ సత్కరిస్తున్న ఏయూ వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ సమావేశ మంది రంలో ఒక గదిని పూర్తిస్థాయిలో ఆధునీకరించి అందించారు. ఆర్కిటెక్చర్ విభాగం పూర్వ విద్యార్థి కె.సురేష్ తన సొంత నిధులతో దీనిని తయారు చేసి వర్సిటీకి అందజేశారు. ముగ్గురికి వసతి కల్పించే విధంగా స్టోర్ రూమ్‌ను పూర్తిస్థాయిలో ఆధునిక సొబగులు అద్దుతూ తీర్చిదిద్ది వర్సిటీకి అందించారు. ఆదివారం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ప్రారంభించారు. అనంతరం గదిని ఆధునీకరించి అందించిన సురేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, ప్లాటినం జూబ్లీగెస్ట్‌హౌస్ డీన్ ఆచార్య కె.రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

21న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ ఆశీలకు వేలం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : జీవీఎంసీ పరిధిలోని రెండవజోన్‌కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపులు, మార్కెట్ ఆశీలకు మార్చి 21వ తేదీ ఉదయం 11 గంటలకు రెండవ జోనల్ కార్యాలయం ఆశీల్ మెట్ట వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివాజీ పార్కు షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్లు 1, 2, 3, 4 5, నెహ్రూ బజార్ రోడ్డు పక్క ఆశీలు (63 షాపులు మినహాయించి) శ్రీనగర్ రోడ్ పక్క ఆశీలు, జగ్గారావు బ్రిడ్జి పక్కన ఆశీలు, వాల్తేరు వీక్లీ మార్కెట్‌లకు ఆసక్తిగల పాటదారులు మార్చి 21వ తేది ఉదయం 11 గంటలకు రెండవజోన్ కార్యాలయం, ఆశీల్‌మెట్ట వద్ద బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు

జిల్లా ఎస్పీ జి. పాలరాజు



బాధితులు ఇచ్చిన వినతులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

విజయనగరం,న్యూస్‌లీడర్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యథ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. పార్వతీపురం పట్టణానికి చెందిన వర్మ ఫిర్యాదు చేస్తూ తన భర్త మద్యానికి అలవాటు పడి తనను, తన పిల్లలను తరుచూ కొడుతున్నట్లుగా, తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నట్లుగా తెలిపారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురిని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చి, సమస్యను పరిష్కరించి, ఫిర్యాదికి న్యాయం చేయవల్సిందిగా మహిళా పిఎస్ డిఎస్పీని ఆదేశించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ పేరుతో భూములు స్వాధీనం తగదు

సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం



భూములు పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆటిలైట్ టౌన్‌షిప్ కోసం 250 ఎకరాలు, స్పోర్ట్స్ కాంప్లెక్ కోసం 150 ఎకరాలు మిగిలిన 500 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ పేరుతో పూరా స్వాధీనం చేసుకోబోయే భూములను సీపీఎం ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం నాయకత్వంలో గండి నాయనబాబు, పి.శేషారత్నం, పి.కోటేశ్వరరావు, యు.సత్యవతి పరిశీలించారు. ప్రభుత్వం తలపెట్టిన భూ సేకరణ సుమారు 900 ఎకరాల్లో సంగివానిపాలెం, అడవగిరి, గంగవరం గ్రామాలలో వ్యాపించిన పంటభూములు పరిశీలించారు. ఆ భూముల్లో ఏళ్లతరబడి నుండి వరి, జీడి, సరుగుడు, జీడిమామిడి, మామిడి పంటలు వేసుకొని చిన్న, సన్నకారు, పేద రైతులు జీవిస్తున్నారని ఆయన అన్నారు. విశాఖ సిటీకి అతి దగ్గరలో వున్న ఈ ప్రాంతమిది. ఈ ప్రాంతం నుండే కూరగాయలు పండించి విశాఖ సిటీలో వున్న రైతు బజారులకు పంపుతున్నారు. కష్టపడి పంటలు పండించుకొని జీవిస్తున్న రైతుల బతులకు చిద్రం చేయడానికి ప్రభుత్వం పూనుకోంటుందని ఆరోపించారు ప్రభుత్వం ప్రజల మనోభావాలను దిక్కరించి మొండిగా వ్యవహరిస్తోంది. ఇదే విధానం కొనసాగిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక గంగవరం సర్పంచ్ మాటూరు దేముడు, సంగివానిపాలెం నాయకులు అందల రమణ, కళ్ళేపల్లి చిన్నంనాయుడు, అడవగిరి నాయ కుల సంకితాతబాబు తదితరుల పాల్గొనారు.



కేజీహెచ్ ఆస్పత్రిలో జాయింట్ కలెక్టర్ జి.సృజన డిజిటల్ రేడియా ఎక్సరే మిషన్ ప్రారంభించారు, ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. అర్జున, తదిత రులు పాల్గొన్నారు.- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

ప్రత్యేక హోదా 5కోట్ల ఆంధ్రుల హక్కు : వైకాపా



ధర్నా చేస్తున్న వైసీపీ నేతలు

విజయనగరం, న్యూస్‌లీడర్ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, ఐదు కోట్ల ఆంధ్రులకు అపర సంజీవని వంటి ప్రత్యేక హోదాను సాధనకోసం మొదట నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని పార్టీ నగరపాలక అధ్యక్షులు ఆశపు వేణు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సూచనల మేరకు విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప మానవహారం సోమవారం పట్టణంలో గంటస్తంభం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశపువేణు, నడిపేన శ్రీనివాసరావులు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి వెంకటర మణమూర్తి సాక్షిగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణం చేసి ప్రజల ద్వారా పదవులు పొంది నేడు ప్రజలకు కుచ్చుటోపి పెట్టారని అన్నారు. పట్టణ యువజన సంఘం అధ్యక్షులు అల్లు చాణిక్య మాట్లాడుతూ ప్రత్యేక హోదా రాకపోవడం వలన పరిశ్రమలు రాక యువతకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికలకు ముందు బాబు వస్తే జాబు అని యువతను నమ్మించి నేడు యువతను నయవం చన చేసారని అన్నారు. ప్రజా సంకల్ప మానవహారం కార్యక్రమానికి మద్దతుగా సిపిఐ నాయకులు కామేశ్వర రావు, జగత ఆశోక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్‌వివి రాజేష్, యువజన సంఘం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు, బొద్దన అప్పారావు, జివివి రంగ, పట్నాన పైడిరాజు, మారం బలబ్రహ్మారెడ్డి, సత్తరపు శంకర్, మజ్జి త్రినాధ్, బోగి రమణ, పిళ్ల నేఱు, జనపరపు రామకృష్ణ, కొనర నారాయణరావు, చిన్ని రవితేజ, ఫణి రాజశేఖర్, వే ముల అశోక్, బి.అప్పలరాజు,పి.కృష్ణ,జి.శ్రీను,రమేష్,మనోజ్ పాల్గొన్నారు.

విభజన చట్టంలో హామీలు అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విభజన చట్టంలో అమలు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రైల్వేజోన్ హామీలను అమలు చేయాలని కోరుతూ సీతమ్మధారలోని గల అల్లూరి విగ్రహం వద్ద వార్వా-నివాస్ సంస్థలు మనం సైతం ప్రదర్శ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్వా అధ్యక్షులు ఎన్ ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి గణేష్, నివాస్ ప్రధాన కార్యదర్శి నారాయణమూర్తి, కె.వి.రమణమూర్తి, ఏపీఐఆర్‌ఓ మూర్తి, కృష్ణమోహన్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రెల్లి కుల మహిళలకు ఉగాది పురస్కారాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక హరిహరబాల రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో చినవాల్తేరు రెల్లి వీధిలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న రెల్లికులానికి చెందిన మహిళలకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటుడు బాలాజి మాట్లాడుతూ రెల్లిలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తద్వారా సమాజంలో గుర్తింపు పొందుతారని సూచించారు. మహిళల్లో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. రెల్లికులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుకపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంటి గురుమూర్తి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉపాకుల రమణమ్మ, నగర శాఖ అధ్యక్షులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, హరిహర బాల రెల్లి యువజన సంఘం అధ్యక్షులు నీలాపు ధర్మరాజు, ప్రతినిధులు ఎస్.వెంకటరావు, సి.హెచ్. చంద్రరావు, ఎస్.చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ముందుగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను నటుడు బాలాజి, జనుకపల్లి వెంకటేశ్వరరావు ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పేద మహిళలకు ప్రముఖ సంఘ సేవకులు జి.వి. రామచంద్రరావు చీరలు పంపిణీ చేశారు.

దొంగనోట్ల ముఠా అరెస్టు



సాలూరు న్యూస్‌లీడర్ : పట్టణంలో గత కొంత కాలంగా జరుగుతున్న దొంగనోట్ల చలామణిపై జటీల ఆంధ్రావాయిస్‌తో పాటు పలు పత్రికల్లో వరుసగా కథనాలు వస్తుండటంతో పోలీసుశాఖ దీనిపై ప్రత్యేక దృష్టిసారించి ఈ దొంగనోట్ల ముఠాపై సమాచారం సేకరించి దొంగనోట్ల చలామణి చేస్తున్న వారిలోని ఒక ముఠాను గుర్తించి వారిపై నిఘా పెట్టారు. ఈ ముఠాలోని ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు వున్నారు. వీరు సాలూరు పట్టణ, రూరల్ ప్రాంతానికి చెందినవారు. కండిబత్తుల శకుంతల, అల్లం శ్యామల, నల్లి మహేశ్వరరావులు సాలూరు పట్టణానికి చెందినవారిగా గుర్తించారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ సొమ్ము ఎలా సంపాదించాలని ఆలోచించి దొంగనోట్ల చలామణి చేస్తే ఆర్థికంగా తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచ్చునని ఒక నిర్ణయానికి వచ్చి అందరూ కలిసి విజయనగరం జిల్లాకి చెందిన విశ్వేశ్వరరావు అనే హొంగార్డు శకుంతలకు భర్త కావడంతో వీరు 1.50 లక్షల రూపాయలతో విశాఖపట్నం వెళ్లి 5లక్షల రూపాయలు నకిలీ కరెన్సీ తీసుకొని వచ్చి దానిని దాముకలో కలిపేస్తున్నారు. వీరిని గుర్తించిన సాలూరు ఎస్ఐ ప్రకృద్దీన్ వీరిపై ప్రత్యేక దృష్టిసారించి ప్రణాళికతో అదుపులోనికి తీసుకున్నారు. వీరి నుంచి 40 నకిలీ 500 నోట్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. వీరితో పాటు హొంగార్డును కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ నకిలీ కరెన్సీ ఒడిశాకి చెందిన వ్యక్తి ద్వారా వచ్చినట్లు ఎఎస్‌పి దీపికాపాటిల్ గుర్తించినట్లు తెలిపారు. వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ప్రణాళికతో పట్టుకుంటామని తెలిపారు. ముఖ్యంగా దొంగనోట్ల చలామణి చేస్తున్న వారి పాటు ఇవి ఎక్కడ ముద్రిస్తున్నారో వారిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని ఎఎస్‌పి విలేకరులకు తెలిపారు. పట్టణంలో దొంగనోట్ల చలామణి ఎక్కువగా వుండడంతో ప్రజలు భయపడవద్దని అప్రమత్తంగా వుంటే నకిలీనోట్లను గుర్తించి అనుమానితులను పట్టుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో పార్వతీపురం సిఐ రాంబాబు, సాలూరు పట్టణ ఎస్ఐ ప్రకృద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

24న మండల సమావేశం

సీతంపేట న్యూస్‌లీడర్. సీతంపేట మండల పరిషత్తు సర్వసభ్యసమావేశం ఈనెల24వతేదీ ఉదయం11గంటలకు స్థానిక ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరపనున్నట్లు ఎంపిడిఓ యు.రాధాకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికిఎంపీటీసీలు,సర్పంచ్‌లు,స్థానిక అధికారులుపాల్గొనాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సూర్యారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 12వార్డుకు చెందిన రెహమాన్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న వైసీపీ అధ్యక్షుడు ముత్యం సూర్యారావు ఆయనను పరామర్శించి రూ.వేలు అందజేసారు. ఈసందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన రెహమాన్‌ను ప్రభుత్వమూ ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నవాబ్, ఉప్పాడ రాము తదితరులు పాల్గొన్నారు

విమలారాణికి జాతీయ విశిష్ట సేవాపురస్కారం




విమలారాణిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

విజయనగరం,న్యూస్‌లీడర్ : పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, ఫిలాంత్రోఫిక్ సొసైటీ సంయుక్తంగా సోమవారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరంలో ఆనం రోటరీ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయనగరంనకు చెందిన కె.విమలారాణికి జాతీయ విశిష్ట సేవా పురస్కారం లభించింది. భాష, సంస్కృతి, సామాజిక, కళారంగాలలో విశేష ప్రతిభ కనబరచిన 22 మందికి ఈ పురస్కారాలు ప్రదానం చేసారు. విమలారాణికి పురస్కారం రావడం పట్ల తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ స్వప్నహైందవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జక్కురామకృష్ణలు హర్షం వ్యక్తం చేసారు.

కొనసాగుతున్నదీక్షలు

సీతంపేట.,న్యూస్‌లీడర్ బోయ,వాల్మీకులను ఎస్టీ.జాబితాలో చేర్చే ధ్యంబు గిరిజన జేఏసీ చేస్తున్న నిరాహార దీక్షలుకొనసాగు తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకొన్న వరకు విరమించే ప్రసక్తి లేదు అని జేఏసీ నాయకులు నిమ్మక కాంతారావు, హెచ్.ప్రసాద్, శ్రీను వెల్లడించారు.

కన్నుల పండువగా నృత్యోత్సవం



నృత్యప్రదర్శన చేస్తున్న చిన్నారులు

విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఏర్పాటు చేసిన నృత్యోత్సవం కన్నుల పండువగా సాగింది. ఎం.మానస జ్యోతి, కె.వి.ఎస్.మోహనిక, కె.వి.ఎస్.ప్రియాంకల నృత్యదర్శకత్వంలో శ్రీసాయిలలితా నృత్యకళానికేతన్‌కు చెందిన 30 మంది విద్యార్థులు తమ నృత్యంతో ఆకట్టుకున్నారు. గురుబ్రహ్మ, గురుర్విష్ణు, గణనాయక పాటలతో ప్రారంభించి, దేవేంద్రమౌళి, నగుమోము కనలేని, ధింతనన ధింతానన తదితర గీతాలకు చిన్నారులు ఎం.రేణుక, కె.నిఖిత, ఉప్పు మోహనసాయి మోనిషా, జి.శ్రీసాత్విక, ఎ.శైలజ, జి.చాందిని, ఆర్.శ్రీనిధి, బి.వర్షిత, పి.తేజస్విని, ఎం.రజిత, ఎస్.విల్హాని, మహతి, పొగుత, వర్మ పవన్‌కుమార్ తదితరులు చక్కగా నృత్య ప్రదర్శన చేశారు.

వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు



వినతులు పరిశీలిస్తున్న జేసీ-2 నాగేశ్వరరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్ 130 వినతులు స్వీకరించారు. అర్జీలేతర వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, బాలా త్రిపుర సుందరి, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ ఎస్.వి.రమణమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి కె.సునీల్‌రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, ఉద్యానవన శాఖ డిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం విద్యార్థుల రైల్‌రోకో



ముంబయి:
రైల్వే శాఖలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ముంబయిలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఉదయం అంతా కార్యాలయాలకు, విద్యాసంస్థలకు వెళ్లే కీలకమైన సమయంలో దాదాపు 400 నుంచి 500మంది విద్యార్థులు రైళ్లను అడ్డుకున్నారు. నగరంలోని మతుంగ, దాదర్ స్టేషన్ల మధ్య సబర్బన్ సర్వీసులను అడ్డుకున్నారు. రైల్ రోకోతో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. ఉదయం 7 గంటలకు ఆందోళనకారులు రైల్వే ట్రాక్‌లపైకి వచ్చి రైళ్లను అడ్డుకున్నారు. మతుంగ నుంచి ఛత్రపతి శివాజీ టెర్మినల్ మధ్య సబర్బన్ సర్వీసులతో పాటు ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా నిలిపేయాల్సి వచ్చిందని, ఈ మార్గంలోని నాలుగు రైళ్లలోనూ రాకపోకలు ఆపేసినట్లు అధికారులు తెలిపారు. రైల్వేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఓ ఆందోళనకారుడు తెలిపారు. పది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మళ్లీ అలాంటి పరిస్థితి రాకూడదనే ఆందోళన చేస్తున్నామని అన్నారు. రైల్వే మంత్రి పీయూష్ గోయల్ ఇక్కడికి వచ్చి తమ డిమాండ్లను నెరవేర్చాలని.. అంత వరకూ ఆందోళన విరమించేది లేదని వెల్లడించారు. ఉద్యోగాల విషయంపై ముంబయి డివిజన్ డివిజనల్ మేనేజర్‌ను పలుమార్లు అభ్యర్థించినా ఫలితం లేదని తెలిపారు. పోలీసులు, రైల్వే అధికారులు, ఆర్పీఎఫ్ జవాన్లు విద్యార్థులతో చర్చలు జరుపుతున్నారని, ముందుగా రైల్వే ట్రాక్‌లను ఖాళీ చేయించడం తమ తొలి లక్ష్యమని సెంట్రల్ రైల్వే చీఫ్ పీఆర్వో సునీల్ ఉదాసీ వెల్లడించారు.

బికినీ ఎయిర్‌లైన్స్ సేవలు ఇక ఢిల్లీకి



న్యూఢిల్లీ:
ప్రముఖ బడ్జెట్ ఎయిర్‌లైన్ వియత్నాం కు చెందిన వియట్‌జెట్ ఢిల్లీనుంచి డైరెక్ట్ విమాన సర్వీసులను ప్రకటించింది. బికినీ ఎయిర్‌లైన్స్‌గా పేరు తెచ్చుకున్న వియట్ జెట్ ఢిల్లీ నుంచి వియత్నాంలోని హోచిమిన్ నగరానికి నడపనున్నట్లు ప్రకటించింది. ఇండియా- వియత్నాం దౌత్య సంబంధాల 45వ వార్షికోత్సవం సందర్భంగా వియత్నాం-ఇండియా బిజినెస్ ఫోరమ్‌లో ఈ విషయాన్ని ప్రకటించింది. ఆసియన్ ఏజ్ నివేదించిన ప్రకారం బికినీ ఎయిర్‌లైన్స్‌గా పేరొందిన వియట్‌జెట్ ఎయిర్‌లైన్స్ జులై- ఆగస్టు లో భారత్‌కు డైరెక్ట్ ఫ్లైట్స్ సేవలు అందించనున్నామని వెల్లడించింది. ఈ రెండు నగరాలమధ్య వారానికి నాలుగు సార్లు విమానాలను నిర్వహిస్తుంది. పైలట్లు, ఎయిర్‌హోస్టెస్‌లు సహా ఇతర క్యాబిన్ క్రూ అంతా బికినీ ధరించి సేవలు అందించడమే ఈ బికినీ ఎయిర్‌లైన్స్ ప్రత్యేకత. అలా బికినీ ఎయిర్‌లైన్స్‌గా ప్రఖ్యాతి పొందింది. 2007లో మహిళా బిలియనీర్ గుయేన్ థీ ఫుంగ్ థావో స్థాపించిన వైమానిక సంస్థ వియత్నాం దేశంలోనే రెండవ అత్యుత్తమ సేవలు అందిస్తున్న అతిపెద్ద సంస్థగా పాపులారిటీ సాధించింది. పైలట్లు, ఫ్లైట్ అటెండెంట్లతో బికినీలు ధరింపజేసి 2011లో ఈ సంస్థ చేసిన ప్రచారం అప్పట్లో వివాదాస్పదమైంది. ఆ కృషి ప్రభుత్వంనుంచి జరిమానా కూడా ఎదుర్కొంది.అయితే కొన్ని ప్రత్యేక విమానాల్లో మాత్రమే ప్రయాణీకులను ఆకర్షించడానికి బికినీల్లో ఉన్నమహిళా సిబ్బందిని ఉపయోగిస్తుంది. అయితే ఇంత ప్రతికూల ప్రచారం ఉన్నప్పటికీ, ప్రారంభించినప్పటి నుంచీ సంస్థ పెరుగుదల గమనీయంగా ఉంది. తాజా త్రైమాసికంలో లాభాల్లో 75.9 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. దీనికి తోడు కంపెనీకి 55 ఏ320, ఏ321 విమానాల విమానాలను కలిగి ఉంది. దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో 385 విమానాలు నడుపుతోంది.

ఫేస్‌బుక్‌కు భారీ నష్టం



శాన్‌ఫ్రాన్సిస్కో: సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ షేర్లు సోమవారం భారీగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఒకే రోజులో షేరు విలువ అత్యధికంగా పడిపోయింది నిన్ననే. రాజకీయ ప్రయోజనాల కోసం ఫేస్‌బుక్ నుంచి దాదాపు 50మిలియన్ల మంది వినియోగదారుల సమాచారం లీకైందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సంస్థ భారీగా నష్టాన్ని చవిచూసింది. వాల్‌స్ట్రీట్‌లో మార్చి 19న ఫేస్‌బుక్ షేరు విలువ 7శాతం పడిపోయింది. 2016లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం సమయంలో సుమారు 5కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని కేంబ్రిడ్జ్ అనలిటికా డేటా అనలిస్ట్ కంపెనీ అక్రమంగా ఉపయోగించుకుందని అమెరికా, బ్రిటన్ మీడియాల్లో వార్తలు రావడంతో ఫేస్‌బుక్ షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.ట్రంప్ ఎన్నికల ప్రచారం కోసం పనిచేసిన కన్సల్టెన్సీకి ఫేస్‌బుక్ వినియోగదారుల వివరాలు ఎలా లభించాయని ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌ను అమెరికా, యూరోపియన్ అధికారులు ప్రశ్నించనున్నారని వార్తలు రావడంతో కంపెనీ షేర్లు భారీగా నష్టపోయాయి. 2014 మార్చి తర్వాత ఒక్క రోజులో ఇంతగా నష్టపోవడం ఇప్పుడే. 2014మార్చిలో ఒక్క రోజులో షేరు విలువ 10.6శాతం పడిపోయింది. డేటా అనలిస్ట్ కంపెనీ కేంబ్రిడ్జ్ అనలిటికా కొన్నేళ్ల క్రితం ఫేస్‌బుక్ యూజ్ నుంచి సమాచారాన్ని తీసుకుంది. గత వారంలో ఫేస్‌బుక్ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్ లాబొరేటరీస్(ఎస్‌సీఎల్), ఫేస్‌బుక్‌కు చెందిన రాజకీయ సమాచార అనలిటిక్స్ సంస్థ కేంబ్రిడ్జ్ అనలిటిక్స్‌ను రద్దు చేసినట్లు ప్రకటించింది. రెండు కంపెనీలు 2015లో సేకరించిన వినియోగదారుల సమాచారాన్ని తొలగించడంలో విఫలమయ్యాయని, ఇది ఫేస్‌బుక్ నిబంధనలకు విరుద్ధమని సంస్థ వెల్లడించింది.

ఆ 39 మంది భారతీయులు చనిపోయారు

రాజ్యసభలో ధ్రువీకరించిన సుష్మాస్వరాజ్



ఢిల్లీ: ఇరాక్‌లో భారతీయుల కిడ్నాప్ ఘటన విషాదాంతమైంది. నాలుగేళ్ల క్రితం ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు బందీలుగా చేసుకున్న ఆ 39 మంది భారతీయులు మృతిచెందినట్లు కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ మంగళవారం రాజ్యసభలో వెల్లడించారు. 'సుదీర్ఘ విచారణ తర్వాత ఆ 39 మంది భారతీయులు మృతిచెందినట్లు వెల్లడైంది. డీఎన్‌ఏ పరీక్షల నిమిత్తం వారి భౌతికకాయాలను బాగ్దాద్‌కు పంపించారు. వీరిలో 38 మంది డీఎన్‌ఏ వారి బంధువుల డీఎన్‌ఏతో సరిపోయింది. ఒకరిది మాత్రం 70శాతం కలిసినట్లు ఇరాక్ అధికారులు సోమవారం సమాచారం పంపారు. భౌతికకాయాలను స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర మంత్రి వీకే సింగ్ ఇరాక్ వెళ్తారు. మృతదేహాలను తీసుకొచ్చే విమానం మొదట అమృత్‌సర్, తర్వాత పట్నా, కోల్‌కతా వెళ్తుంది' అని సుష్మాస్వరాజ్ రాజ్యసభలో తెలిపారు. ఉపాధి నిమిత్తం ఇరాక్‌లోని మోసుల్ నగరం వెళ్లి కూలీలుగా పనిచేస్తున్న ఓ భారతీయుల బృందం 2014లో కిడ్నాప్‌కు గురైంది. మోసుల్ నుంచి తిరిగి వస్తుండగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అపహరించి వీరిని బంధీలుగా చేసుకున్నారు. అప్పటి నుంచి వీరి ఆచూకీ తెలియరాలేదు. వీరిని విడిపించేందుకు భారత ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. కాగా.. వీరిలో ఒకరైన హర్జిత్ మాసీ అనే వ్యక్తి ఆ మధ్య ఇస్లామిక్ చెర నుంచి తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ సమయంలో ఆయన కొన్ని కీలక విషయాలు చెప్పారు. తనతో పాటు బంధీలుగా ఉన్న మిగతావారిని బాదుష్ సమీపంలోని ఎడారిలో చంపేసినట్లు తెలిపారు. అయితే హర్జిత్ వ్యాఖ్యలను ప్రభుత్వం తోసిపుచ్చింది. సరైన ధ్రువీకరణ లేకుండా వారంతా చనిపోయారని భావించడం సరికాదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గతేడాది జులైలో మోసుల్ నగరంలో ఒకేచోట వందల సంఖ్యలో సామూహిక సమాధులు గుర్తించారు అక్కడి అధికారులు. దీంతో ఆ దిశగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో 39 మంది భారతీయులు చనిపోయినట్లు తేలింది. విచారణ నిమిత్తం మృతదేహాలను సమాధుల నుంచి వెలికితీసి డీఎన్‌ఏ పరీక్షలు చేసినట్లు సుష్మాస్వరాజ్ వెల్లడించారు. డీఎన్‌ఏ పరీక్షతో వారు చనిపోయారని నిర్ధారణకు వచ్చిన తర్వాతే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులే వీరిని చంపేసినట్లు చెప్పారు. మృతులు పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్, బిహార్‌కు చెందినవారని తెలిపారు. ఈ నేపథ్యంలో మృతులకు సంతాపం తెలియజేస్తూ రాజ్యసభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

తొలి యాక్సిడెంట్ చేసిన డ్రైవర్ లెస్ కారు

మహిళ మృతి - అమెరికాలో ఘటన



సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు అప్పుడిప్పుడే ప్రపంచవ్యాప్తంగా విస్తరించే దిశగా అడుగులు వేస్తుండగా, ఈ కార్లతో ఇబ్బందులూ ఉంటాయని తొలిసారి నిరూపితమైంది. అమెరికాలోని అరిజోనా పరిధిలోని టెంపీ ప్రాంతంలో ఉబెర్ సెల్ఫ్ డ్రైవింగ్ కారు యాక్సిడెంట్ చేయగా, ఓ మహిళ చనిపోయింది. ప్రపంచంలో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ యాక్సిడెంట్ లో ప్రాణాలు పోవడం ఇదే తొలిసారి. ఈ ఘటనతో అమెరికా, కెనడాల్లో తమ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను సస్పెండ్ చేస్తున్నట్లు ఉబెర్ పేర్కొంది. యాక్సిడెంట్ జరిగిన సమయంలో కారు స్వీయ డ్రైవింగ్ నిబంధనల్లో ఉందని, వెహికిల్ ఆపరేటర్ కూడా స్టీరింగ్ ముందు కూర్చునే ఉన్నారని టెంపీ పోలీసులు వెల్లడించారు. ఓ క్రాస్ వాక్ వద్ద మహిళ నడుస్తూ వెళుతుండగా, ఈ కారు ఢీకొందని, తీవ్ర గాయాలపాలైన ఆమెను చికిత్స నిమిత్తం తరలించగా, ఆసుపత్రిలో కన్నుమూశారని తెలిపారు. ఈ ఘటనతో డ్రైవర్ లెస్ కార్లపై చేస్తున్న పరీక్షలను నిలిపివేస్తున్నట్లు ఉబెర్ పేర్కొంది. మృతురాలి కుటుంబానికి సంతాపం తెలుపుతున్నామని, విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని ఉబెర్ టెక్నాలజీస్ ప్రతినిధి ఒకరు ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు.

20కి చేరిన డయేరియా మరణాలు

వణుకుతున్న గుంటూరు ప్రజలు

చికిత్స పొందుతున్న మరో 40 మంది



గుంటూరు మెడికల్:
గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో డయేరియాతో చికిత్స పొందుతున్న ఆలీనగర్ మూడవ లైన్ ప్రియాంక గార్డెన్ ప్రాంతానికి చెందిన షేక్ ఇస్మాయేల్(52) సోమవారం మృతి చెందాడు. దీంతో డయేరియా మరణాలు 20కి చేరుకున్నాయని ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. జీజీహెచ్ అధికారులు అధికారికంగా ఎనిమిది డయేరియా మరణాలుగా, మరో ఎనిమిది అనుమానిత మరణాలుగా తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం మరణాలు 24 ఉన్నాయి. గుంటూరు రమేష్ హాస్పటల్‌లో బాధితులు 13 మంది సోమవారం నాటికి చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండి వెంటిలేటర్‌పై ఉన్నారు. కిడ్నీ సమస్య తలెత్తి ఒకరు డయాలసిస్ చేయించుకుంటున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో 40 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు.

డయేరియా పేరు వెలితే హడల్


గుంటూరు తూర్పులో ఈనెల 3న మూడు ప్రాంతాల్లో ప్రారంభమైన డయేరియా నేడు నగరం అంతా విస్తరించటంతో ప్రజలు హడలిపోతున్నారు. కార్పొరేషన్ కుళాయి నీరు, మినరల్ వాటర్ ప్లాంట్స్ నీరు సైతం కలుషితం అయినట్లు నిర్ధారణ జరిగింది. దీంతో మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి తెచ్చుకున్న నీరు సైతం తాగాలన్నా భయపడిపోతున్నారు.

అదుపులోకి రాని వాంతులు, విరోచనాలు

రెండు వారాలు దాటినా డయేరియా పూర్తిగా అదుపులోకి రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఆనంద్‌పేట మూడోలైన్‌కు చెందిన షేక్ అల్లాబక్షు రెండు రోజులుగా వాంతులు, విరోచనాలతో బాధపడుతూ సోమవారం చికిత్స కోసం జీజీహెచ్‌కు వచ్చారు. వారం రోజుల కిందట అల్లుడు ఖాన్ కూడా డయేరియా బారిన పడి చికిత్స పొందినట్లు ఆయన తెలిపారు. పత్తిపాడుకూరు మండలం అనంతవరప్పాడు గ్రామానికి చెందిన ముదిగంట పార్వతి, వినుకొండకు చెందిన యోహాను, బారాఇమామ్‌పంజా సెంటర్‌కు చెందిన ఇబ్రామ్, పాత గుంటూరుకు చెందిన పొట్లూరి నాగరాజుతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన 15 మంది సోమవారం డయేరియాతో బాధపడుతూ జీజీహెచ్‌లో చేరారు.

పురుషులకు సురక్షిత గర్భనిరోధక మాత్ర

అమెరికా శాస్త్రవేత్తల ఆవిష్కరణ



వాషింగ్టన్:
పురుషుల్లో ప్రభావవంతంగా పనిచేసే గర్భ నిరోధక మాత్రను శాస్త్రవేత్తలు తాజాగా అభివృద్ధి చేశారు. దాని వాడకం సురక్షితమని తేలినట్లు వెల్లడించారు. వాస్తవానికి పురుషులు వినియోగించేందుకు వీలుగా కొన్ని గర్భనిరోధక మాత్రలను శాస్త్రవేత్తలు గతంలోనే అభివృద్ధి చేశారు. అయితే, అవి కాలేయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని.. రోజుకు ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో మాత్రలను వేసుకోవాల్సి వస్తుందని తేలడంతో వాటి వినియోగానికి ఎవరూ మొగ్గుచూపలేదు. ఇందుకు పరిష్కారమార్గంగా 'డైమిథేన్డ్రోలైన్ ఉండెకనోయేట్(డీఎంఏయూ)' అనే ఔషధాన్ని అమెరికా శాస్త్రవేత్తలు తాజాగా అభివృద్ధి చేశారు. డీఎంఏయూ మాత్రల వాడకం అత్యంత సురక్షితమని.. రోజుకు ఒక్క మాత్ర వేసుకుంటే సరిపోతుందని వారు నిర్ధారించారు.

కాలేజీ హాస్టల్‌లో గదికి ఇద్దరే...

10 తరువాత పడుకోవాల్సిందే

విద్యార్థుల మేలు కోసం తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదేశాలు




అరకొర వసతులు ఉన్న హాస్టళ్లలో ఉంటూ ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకూ ఒత్తిడికి గురవుతూ చదవలేక చదువుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థినీ విద్యార్థుల మేలు కోసం తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫీజుల పేరిట లక్షల రూపాయలు దండుకుంటూ, కనీస మౌలిక వసతులు కల్పించని యాజమాన్యాలపై కఠిన చర్యలకు దిగనుంది. ఇంటర్ కాలేజీలకు మార్గదర్శకాలు విడుదల చేస్తూ, వాటిని మీరితే కొరడా ఝళిపిస్తామని హెచ్చరించింది.ఇక ప్రధాన నిబంధనలను పరిశీలిస్తే, హాస్టల్ గదిలో ఇద్దరు మాత్రమే ఉండాలి. 8 మంది బాలురకు ఒకటి, ఆరుగురు బాలికలకు ఒకటి బాత్ రూము తప్పనిసరి. ఒక్కో విద్యార్థికి 50 చదరపు అడుగుల స్థలం ఉండాలి. ఉదయం 6 గంటలలోపు నిద్రలేపకూడదు. రాత్రి 10 గంటల తరువాత స్టడీ అవర్స్ ఉండరాదు. 360 మంది విద్యార్థులు ఓ యూనిట్‌గా ఉండాలి. యూనిట్ లో ఆరుగురు వంట సిబ్బంది తప్పనిసరి. భోజనం నాణ్యంగా ఉండాలి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో నిరంతరం పర్యవేక్షించాలి. నెల కోసారి పేరెంట్, టీచర్ సమావేశం తప్పనిసరి. సెలవులు ఇస్తే విద్యార్థులను కలుసుకునే అవకాశం తల్లిదండ్రుల కు కల్పించాలి. ఈ నిబంధనలు ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలలతో పాటు ప్రభుత్వ కాలేజీలకూ వర్తిస్తాయి.

ప్రత్యేక హోదా ఏపీకి లైఫ్ లైన్

అవిశ్వాసంపై చర్చకు సహకరించండి

రాజకీయ పార్టీలకు జగన్ విజ్ఞప్తి




ప్రత్యేక హోదా ఆంధ్రరాష్ట్రానికి లైఫ్ లైన్ అని, అన్ని పార్టీలూ అత్యంత కీలకమైన అవిశ్వాస తీర్మానంపై చర్చకు సహకరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ అన్ని పార్టీలకూ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై తాము అవిశ్వాస తీర్మానం పెట్టామని, దీనిపై చర్చ సాగకుండా బీజేపీ చూస్తోందని, ఇతర పార్టీలు లేవనెత్తుతున్న అంశాల గురించి తనకు అవగాహన ఉందని, అయితే ప్రత్యేక హోదాపై చర్చను అడ్డుకోవద్దని కోరుతున్నానని కోరారు. తన మాట వినాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే సమయంలో ఇదే పార్లమెంట్ లో హోదాపై హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

అంగుళం భూమి కూడా వదులుకోం: చైనా



బీజింగ్:
దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి చర్యలకైనా సిద్ధమే అంటున్నారు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్. తమ భూభాగంలో అంగుళం కూడా వదులుకునేది లేదని, అవసరమైతే ఇందుకోసం యుద్ధానికి కూడా సిద్ధమేనంటున్నారు. జిన్‌పింగ్ ఇటీవలె రెండో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. మంగళవారం అక్కడి పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి జిన్‌పింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ సహా సరిహద్దు దేశాలకు పరోక్షంగా హెచ్చరికలు చేశారు. 'చైనా నుంచి అంగుళం భూమి కూడా వదులుకోవద్దు. ఇది చైనా దేశం, ప్రజల బలమైన విశ్వాసం. మా దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ ప్రజల ఆకాంక్ష కూడా ఇదే. చైనాను విడగొట్టాలని ఎవరైనా ప్రయత్నం చేస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమే. ప్రపంచ దేశాల్లో మా స్థానాన్ని తిరిగి పొందడం కోసం యుద్ధానికైనా వెనుకాడం' అని జిన్‌పింగ్ అన్నారు. చైనా, భారత్ మధ్య ఎప్పట్నుంచో సరిహద్దు వివాదాలు నడుస్తున్న విషయం తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు తమ భూభాగంలోనివేనని చైనా ఆరోపణ. ఇదే కాకుండా తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంపై కూడా అధికారం తమదేనని డ్రాగన్ దేశం వాదిస్తూ వస్తోంది. తైవాన్ దేశం కూడా చైనాలో భాగమేనని చెబుతోంది. తాజాగా ఈ వాదనలను నేడు జిన్‌పింగ్ తన ప్రసంగంలో మరోసారి పునరుద్ఘాటించారు. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో జిన్‌పింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేగాక.. అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రం పదవిలో కొనసాగే పరిమితిని ఎత్తేస్తూ చైనా చట్టంలో సవరణలు చేశారు. దీంతో జిన్‌పింగ్ అధ్యక్షుడిగా జీవితకాలం కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

ఆన్సర్ షీట్స్‌లో రూ.500, రూ.100 నోట్లు



ఉత్తర్‌ప్రదేశ్ :
పరీక్షలు సరిగ రాయకుండా ఎక్కడ ఫెయిల్ అవుతామో అని భయపడిన విద్యార్థులు ఏం చేశారో తెలుసా, సమాధానాలు రాసిన పేపర్‌లో రూ.500, రూ.100 నోట్లు పెట్టారు. పిల్లలు రాసిన సమాధానాలను దిద్ది మార్కులిద్దాం అనుకున్న ఉపాధ్యాయులకు ఆ నోట్లు చూసి దిమ్మ తిరిగింది. ఈ డబ్బులు తీసుకుని నన్ను పాస్ చేయండి అంటూ రాసి పేపర్ల మధ్యలో నోట్లు పెట్టారు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందిన ఇంటర్ విద్యార్థులు. ఇంటర్ బోర్డు పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకనంలోనే ఈ వింత చోటు చేసుకుంది. సరిగ్గా పరీక్షలు రాయకుండా విద్యార్థులు ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులు అంటున్నారు. ఏమీ రాయకున్నా కాపీ కొట్టి పాస్ అవుతున్న విద్యార్థులున్నారు. కానీ వీళ్లు మాత్రం ఏకంగా ఉపాధ్యాయులనే కొనేద్దాం అనుకున్నారు. ఈ విషయంపై మూల్యాంకనం చేస్తున్న ఉపాధ్యాయులు స్పందిస్తూ.. తాము విద్యార్థులకు మెరిట్ ఆధారంగానే మార్కులు ఇస్తున్నామని, ఇలాంటి ట్రిక్కులు, పిచ్చి పనులకు మార్కులు ఇవ్వబోమని తెలిపారు. విద్యార్థులు విద్యపై సరిగ్గా దృష్టి పెట్టకుండా, ఇలాంటి పనులు చేయడం వల్ల ఉత్తీర్ణత సాధించడం సాధ్యం కాదని అన్నారు. ఇప్పటికైనా చదువుపై శ్రద్ధ పెట్టి మంచిగా సమాధానాలు రాసి పాస్ కావాల్సిందిగా కోరుతున్నారు. చాలా నోట్లే వచ్చాయని. కానీ మేము వాటికి అమ్ముడుపోము అని తెలిపారు.

శ్రియ పెళ్లి.. తొలి ఫొటో!



హైదరాబాద్: ప్రముఖ నటి శ్రియ, రష్యాకు చెందిన ప్రియుడు ఆండ్రీ కోశ్చీవ్‌ను రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో పెళ్లి చేసుకున్నట్లు మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు శ్రియ..ఆండ్రీ పెళ్లి చేసుకున్న ఫొటోలు బయటికి వచ్చాయి. అయితే వీరిద్దరూ ఉదయ్‌పూర్‌లో కాకుండా ముంబయిలో స్నేహితులు, కుటుంబీకులు, సన్నిహితుల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. శ్రియ ఎరుపురంగు చీరలో, నగలతో మెరిసిపోతున్నారు. వరుడు ఆండ్రీ షేర్వానీ ధరించారు. ఇద్దరూ ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకుంటున్నప్పుడు తీసిన ఫొటో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఆండ్రీ రష్యాకు చెందిన వ్యాపారవేత్త. దాదాపు ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. కొన్ని రోజుల తర్వాత శ్రియ మళ్లీ చిత్రీకరణలో పాల్గొంటారు. ప్రస్తుతం ఆమె 'వీరభోగ వసంతరాయులు', 'తడ్కా' చిత్రాల్లో నటిస్తున్నారు.

స్వల్పంగా పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలు



న్యూఢిల్లీ: పెట్రోల్, డీజిల్ ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ మేరకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ ధరలు స్వల్పంగా పెరిగాయనీ, పెరిగిన ధరలు మంగళవారం ఉదయం 6గంటలనుంచి అమల్లో ఉంటుందని ప్రకటించింది. డీజిల్‌పై 7పైసలు, పెట్రోల్‌పై ఒక పైస పెరిగిందని చెప్పింది.పెరిగిన ధరల ప్రకారం మెట్రో నగరాల్లో లీటరు పెట్రోల్ ధరలు ఇలా ఉన్నాయి. ఢిల్లీ(రూ. 72.94), కోల్‌కతా(రూ. 74.94), ముంబై(80.07), చెన్నై(రూ.74.87). మొత్తంగా ఈ సంవత్సరం మొత్తంలో పెట్రోల్‌పై రూ.2.20 -2.34, డీజిల్‌పై రూ. 3.16-3.61 పెరిగాయి. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధర సోమవారం స్వల్పంగా క్షీణించింది. ఫ్యూచర్స్‌లో క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 24 సెంట్లు నష్టపోయి 65.97 డాలర్లుగా నమోదైంది.

శ్రద్ధాంజలి



మంచి మనిషి, మృదుస్వభావి
స్నేహశీలి, అందరినీ ఆప్యాయంగా
పలుకరించే మంచి మనిషి
కీ॥శే॥ వేగి లక్ష్మణరావు గారి
మరణానికి చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మకు శాంతిని
ప్రసాదించాలని దేవుని
కోరుకుంటూ... మీ కుటుంబ
సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని
తెలుపుతూ...

కీ॥శే॥ వేగి లక్ష్మణరావు గారు
జననం : 4-8-1969 మరణం : 11-03-2018

కాండ్రేగుల వెంకట జగ్గారావు, జాగీరి మర్చెంట్, S/o సముద్రాలు
ఎం. సత్యనారాయణమూర్తి, ఎస్.వి.ఆర్ ఆటో స్ప్రింగ్స్, S/o సత్యారావు
కొయిలాడ నూకరాజు, ఫైనాన్షియర్, సతకంపట్టు
కాండ్రేగుల గంగరాజు, ఫైనాన్షియర్, రింగ్‌రోడ్డు
కొణతాల రాము, నవ్య చికెన్స్, కాలేజీ జంక్షన్
కాండ్రేగుల రమేష్ బాబు, జాగీరీ మర్చెంట్
కొణతాల తాతఅప్పారావు, S/o ఆకుల అప్పారావు
కొణతాల నూకరాజు (నానాజీ), ఫైనాన్షియర్
సూరిశెట్టి వెంకట అప్పారావు, కంప్యూటర్ షాపీ

పెద్దకర్మ : 21-03-2018 బుధవారం వేగి వీధి, గవరపాలెం అనకాపల్లిలో గల వారి స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

ఫోటో కోసం అభిమానుల పాట్లు



తమ అభిమాన హీరోను ఒక్కసారైనా నేరుగా కలవాలని ఫోటో దిగాలని అభిమానులకు కోరిక ఉండటం సహజం. ఇది అందరికి వర్తిస్తుంది. కాకపోతే ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి అభిమానిని సంతృప్తి పరచడం హీరోలకు తలకు మించిన పనిగా మారుతోంది. స్వతహాగా రిజర్వ్ గా ఉండే మహేష్ తన ఫాన్స్‌తో మరీ ఎక్కువ కలివిడిగా ఉండటం – కలిసిపోవడం తక్కువగా చూస్తూ ఉంటాం. కాని భరత్ అనే నేను నుంచి కొంత ఫాన్స్ కోసం సమయం కేటాయించాలనుకున్నాడు మహేష్. అనుకోవడం ఆలస్యం ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న భరత్ అనే నేను సాంగ్ షూట్ జరుగుతున్న అల్యూమినియం ఫ్యాక్టరీ సెట్ వద్దకు రమ్మని తన పిఆర్ఓ ద్వారా సందేశం పంపించారు. షూటింగ్ గ్యాప్ లో వాళ్ళతో ఫోటో తీసుకుని ముచ్చట తీర్చాలని ఈ ప్లాన్. దానికో సిస్టం కూడా పెట్టారు. ఒక్కో జిల్లా నుంచి వచ్చే అభిమానుల సమూహానికి ఐడి కార్డులు ఇచ్చి ఒకేసారి మహేష్ తో ఫోటో తీసుకునే అవకాశం కల్పించింది పిఆర్ టీం. మొదట పదుల్లో స్టార్ట్ అయిన సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ అందరికి న్యూస్ వైరల్ కావడంతో వందల్లో తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. మొదట ఇదంతా లైట్ గానే తీసుకున్న మహేష్ బాబు రాను రాను ఈ తతంగం పెద్ద జాతరను తలపించే విధంగా తయారవడంతో కాస్త అసహనానికి లోనైనట్టు ఇన్ సైడ్ టాక్. అది సహజమే. ఇంకా చాలా పనులు బాలన్స్ ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో అభిమానుల తాకిడిని తట్టుకోవడం అంటే మాటలు కాదు.

భాష్పాంజలి



మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి,
ఎవరు పిలిచిన చిరునవ్వుతో పలకరించే సహృదయులు
కీ॥శే॥ భీమరశెట్టి సంజీవ్ కుమార్ గారి
అకాల మరణం మాకందరికీ తీరని లోటు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ...

– భార్య : పార్వతీ దేవి

కుమారులు :	కోడళ్ళు :
బి. ఎన్. ఎస్. మనోజ్ కుమార్	పద్మ
బి. యుగంధర్ పరదేశి నాయుడు	జయ

మనుమరాలు : హనీష

అన్నయ్య :	వదిన :
బి. నాగ శేఖర్ (లేటు)	హేమ లత

కుమారుడు - కోడలు : బి.ఎన్.పి. చందర్ - కిరణ్మయి
కుమార్తె - అల్లుడు : మళ్ళ భార్గవి - సతీష్ చంద్రశేఖర్
మనుమరాలు : దేవకి సాహితి

తమ్ముళ్ళు :	మరదళ్ళు :	వారి పిల్లలు :
బి. రమేష్	సునీత	అఖిల్, షాహితి, షషాంత్
బి. అర్జున్	మాధురి	నిశాంత్

చెల్లి :	బావ :	వారి పిల్లలు :
వేగి షర్మిల	వేగి జగన్నాథ దాసు	శ్రుజన్, శ్రావిక

జననం : 27-7-1961 | మరణం : 07-03-2018

కీ॥శే॥ భీమరశెట్టి సంజీవ్ కుమార్ గారు
Managing Partner - M/s. Victory Constructions

(లేటు) భీమరశెట్టి పరదేశిరావు - పార్వతీదేవి ల ద్వితీయ పుత్రుడు
(లేటు) దాడి వెంకట రమణ - మహాలక్ష్మి (అనకాపల్లి)ల నాల్గవ అల్లుడు

పెద్దకర్మ : తేది : 21-03-2018 బుధవారం డోర్. నెం. 48-06-57/1, శ్రీనగర్, రామాటాకీస్ దగ్గర, విశాఖపట్నంలో గల మా స్వగృహము నందు జరుగును. ఫోన్ : 98481 91739, 76758 67243

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832